అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :54 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం- 26 - నవంబర్- 2025

## ఏపీలో కొత్తగా 3 జిల్లాలు... సీఎం చంద్రబాబు ఆమోదం

కొత్తగా మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలు

రాష్ట్రంలో 29కి చేరనున్న మొత్తం జిల్లాల సంఖ్య

కొత్తగా ఐదు రెవెన్యూ డివిజన్లు, ఒక మండలానికి గ్రీన్ సిగ్నల్

మంత్రుల కమిటీ సిఫార్సులకు ఆమోదం తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆయన ఆమోదముద్ర వేశారు. మంత్రుల కమిటీ సమర్పించిన నివేదికపై రెండు రోజుల పాటు సమీక్ష నిర్వహించిన చంద్రబాబు, కొన్ని మార్పులతో ఈ ప్రతిపాదనలను అంగీకరించారు. మిగతా..2లో

## తిరుమలలో 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం..

డిసెంబర్ 30 నుంచి 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు

సామాన్య భక్తులకు ప్రాధాన్యం.. తొలి మూడు రోజులు సర్వదర్శనానికే

వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని గణనీయంగా తగ్గించిన టీటీడీ

మొత్తం 8 లక్షల మందికి దర్శనం కల్పించేలా ఏర్పాట్లు

నవంబర్ 27 నుంచి ఆన్‌లైన్‌లో టోకెన్ల రిజిస్ట్రేషన్




తిరుపతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుభవార్త అందించింది. ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే వైకుంఠ ద్వార దర్శనాల తేదీలను అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ 30 నుంచి 2026 జనవరి 8 వరకు మిగతా..2లో

## బుధవరం 'మాక్ అసెంబ్లీ' మంగళగిరి విద్యార్థిని అభినందించిన మంత్రి లోకేశ్



- విద్యార్థిని, కుటుంబసభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన లోకేశ్
- వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 8వ తరగతి విద్యార్థిని కనకపుట్లమ్మ

అమరావతి : నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై స్పందిస్తారు. అందుకోసం పిల్లలకు చిన్నప్పటి నుంచి విద్యా బుద్ధులతో మిగతా..2లో

## రాయలసీమ రైతుల అభివృద్ధికి రూ.40 వేల కోట్లు

# 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు

- ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే
- రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సీఎం చర్చించారు.




అమరావతి : రాయలసీమ రైతుల అభివృద్ధికి రూ.40 వేల కోట్ల వ్యయంతో అభివృద్ధి కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగు లక్ష్యంగా దీనిని రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతున్నందున వీటిని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై

## ముంచుకొస్తున్న మరో తుపాను... రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు




- ★ దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం
- ★ 48 గంటల్లో తుపానుగా మారే అవకాశం
- ★ పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన

## 12 గంటల ప్రయాణం 2 గంటలకు.. తిరుపతి మీదుగా దూసుకెళ్లనున్న బుల్లెట్ రైలు




- చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు మార్గంలో మార్పు
- తిరుపతి మీదుగా నడిపేందుకు ప్రణాళికలు సిద్ధం
- తమిళనాడు ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రైల్వే
- 12 గంటల ప్రయాణ సమయం 2.20 గంటలకు తగ్గదల

### శతాబ్దాల నాటి గాయాలు ఇవాళ నయం అయ్యాయ్

## అయోధ్యలో ప్రధాని మోదీ

- భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచింద్న మోదీ
- అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు.



ఢిల్లి : అయోధ్యలో ఎగురవేసిన ధర్మధ్వజం కేవలం జెండా మాత్రమే కాదని భారతీయ సాంస్కృతిక పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అయోధ్యలో ధ్వజారోహణం అనంతరం జైశ్రీరామ్ నినాదంతో మోదీ ప్రసంగాన్ని ప్రారంభించారు. రామ భక్తుల సంకల్పం సిద్ధించిందని వ్యాఖ్యానించారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి తీర్మానం నెరవేరినట్లు తెలిపారు. రామరాజ్య వైభవాన్ని ఈ జెండా ప్రతిబింబిస్తుందని, శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందని అన్నారు. మిగతా..2లో

## నీతీశ్ కేబినెట్‌లో వారసుల హవా

# 26మంది మంత్రుల్లో 10మంది వారే

విపక్షం విమర్శలను ఎన్‌డీఏ ఎలా ఎదుర్కొంటుంది?

నీతీశ్ సర్కారులోని 10 మంది మంత్రులు రాజకీయ వారసులే

ప్రముఖ రాజకీయ కుటుంబాల నేతలకే మంత్రి పదవులు- ఎమ్మెల్యేగా గెలవకున్నా మినిస్టర్ అయిన ఉపేంద్ర కుశ్వాహా కుమారుడు- వారసత్వ రాజకీయాలపై అధికార, విపక్షాల వాగ్యుద్ధం




ఢిల్లి : రాజకీయాల్లో బంధుప్రీతికి చోటు ఇవ్వని ఆదర్శ నేత బిహార్ సీఎం నీతీశ్ కుమార్. ఆయన కుటుంబం నుంచి ఇప్పటివరకు ఒక్కరు కూడా రాజకీయాల్లోకి రాలేదు. కనీసం తన కుమారుడికి ఎలాంటి పదవిని నీతీశ్ ఇచ్చుకోలేదు. అయితే ఆయన సారథ్యంలోని బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 26 మంది మంత్రుల్లో 10 మంది రాజకీయ వారసులే. ఆర్‌జేడీ, కాంగ్రెస్ వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయంటూ ఎన్నికల ప్రచారం సమయంలో ఎన్‌డీఏ కూటమిలోని బీజేపీ, జేడీయూ ఊదరగొట్టాయి. తీరా ఎన్నికల్లో గెలిచాక, మంత్రుల ఎంపికలో వివిధ రాజకీయ కుటుంబాల వారసులకే పెద్దపీట వేశారు. ఇంతకీ మంత్రులైన రాజకీయ వారసులు ఎవరు? రాజకీయ వారసత్వం విషయంలో విపక్షాల విమర్శలను ఎన్‌డీఏ కూటమి ఎలా ఎదుర్కొంటుంది? దీన్ని రాజకీయ పండితులు ఏ కోణంలో చూస్తున్నారు? ఈ కథనంలో చూద్దాం.

**పార్టీల వారీ లెక్క : మంత్రుల్లో రాజకీయ వారసులు**

జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ సారథ్యంలోని బిహార్ సర్కారులో మొత్తం 26 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో 14 మంది బీజేపీకి, 8 మంది జేడీయూకు, ఇద్దరు ఎల్‌జేపీకి, ఒక్కొక్కరు హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం), రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) మిగతా..2లో

## ఇతర పార్టీల్లో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోం




- పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామన్న జగ్గారెడ్డి
- వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని స్పష్టీకరణ
- రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పినా విననని వ్యాఖ్య

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

### ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం

# రూ.14 వేల కోట్లు సిద్ధం

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్న మంత్రి నాదెండ్ల

అనపర్తి నియోజకవర్గంలో ఆర్ఎస్కే కేంద్రాల సందర్శన

గతేడాది కన్నా రూ.72 అధికంగా మద్దతు ధర చెల్లిస్తామని హామీ



అమరావతి : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం ప్రభుత్వం రూ.14 వేల కోట్లను సిద్ధం చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. బలభద్రాపురం, పొలమూరు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను (ఆర్ఎస్కే) ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించి, అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు కుటుంబాల ఆదాయం పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పండించిన పంటకు కనీస మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, గతేడాది కంటే క్వింటాలుకు రూ.72 అదనంగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని ఆయన వివరించారు.

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి

# పోవాలనుకుంటున్నారు




- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్

## అసెంబ్లీలో నేనే సీనియర్.. కేసీఆర్ అక్కడ ఓడిపోయారు..




మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి వరుసగా ఏడు సార్లు గెలిచానని గుర్తు చేశారు. అసెంబ్లీలో కేసీఆర్ తర్వాత తానే సీనియర్ అని చెప్పారు. అయితే.. మీడియా చిట్‌చాట్‌లో రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒకేపార్టీ నుంచి మిగతా..2లో

# సంపాదకీయం

## కులాల లెక్కలతో జాతి నిర్మాణమా

కఠోర వాస్తవాలకు అక్షర రూపాలుగా, సిద్ధాంతాలుగా నిలిచినవి ఒకపట్టాన అంతరించిపోవు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం నినాదాలు ఫ్రెంచ్ విప్లవంతో హోరెత్తాయి. అవి సాకారం కావాలన్న తపన మనుషుల్లో బలంగా ఉండబట్టే ఇప్పటికీ అవి మారుమోగుతున్నాయి. మనుషులను తట్టిలేపుతూనే ఉన్నాయి. కడలి ఆటుపోటుల్లా కొంతకాలం వాటికి ప్రాబల్యం పెరగొచ్చు. తరగొచ్చు. పూర్తిగా సమసిపోవటమంటూ ఉండదు. సోషలిజం పేరుతో ఏర్పాటైన రాజ్యాలన్నీ కుప్పకూలిన తర్వాత మార్క్సిజం ప్రపంచం నుంచే అంతరించిపోతుందనే భావన కలిగింది. మానవమేధపై 150 ఏళ్ల మార్క్సిస్టు భావాల నియంతృత్వం తొలగిపోయిందని ఘనంగా ప్రకటనలూ వెలువడ్డాయి. ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభాలు కుదిపివేస్తున్నప్పుడూ, పర్యావరణం ప్రమాదస్థాయికి చేరుతోందన్న హెచ్చరికలు ప్రబలుతున్నప్పుడూ పరిష్కారాల అన్వేషణలో ఆ భావాలకు ప్రాధాన్యం ఏదో విధంగా వస్తూనే ఉంది. వాటిల్లో కొన్ని ఇప్పటి పరిస్థితులకు సరిపోకపోవచ్చు. కొన్నిటిని పరిపుష్టం చేయాల్సి రావొచ్చు, కొన్నిటిని వదులుకోవాల్సీ రావొచ్చు. కానీ అన్నిటినీ పూర్తిగా పక్కకుపెట్టే స్థాయికి మానవ సమాజం ఇంకా ఎదగలేదు. సంపద పంపిణీలో న్యాయబద్ధత ఉండాలనే మనుషుల యుగయుగాల తపనకు అక్షరరూపం ఇవ్వబట్టే అవి అంతరించటం లేదు. అలాగే మన చేతల్లో, చేతనలో, మంచిచెడుల అంచనాల్లో, ఎక్కువ తక్కువ కొలతల్లో కులదృష్టి ప్రబలంగా ఉన్నంతవరకూ 90 ఏళ్ల క్రితం అంబేడ్కర్ వ్యక్తంచేసిన భావాలకూ కాలదోషం పట్టదు. 'కులం పునాదులపై మీరు దేన్నీ నిర్మించలేరు. ఆ పునాదిపై జాతిని నిర్మించలేరు. ఆ పునాదిపై నైతికతను స్థాపించలేరు. ఆ పునాదిపై దేన్ని నిర్మించినా అది పగుళ్లు వారుతుంది. అసంపూర్ణంగా మిగిలిపోతుంది' అని అంబేడ్కర్ ఆనాడు చేసిన హెచ్చరికలో ఎంతో ప్రగాఢత, కఠోర సత్యం ఉన్నప్పటికీ సమకాలీన భారతం అందుకు వ్యతిరేక దిశలోనే వెళుతోంది. కులాలవారీగా మనుషులను లెక్కించి ఆ మేరకు పదవులూ, ఉద్యోగాలూ, విద్యా సీట్లనూ పంచాలన్న విధానాన్ని ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎంచుకుంటే.. బీజేపీ కూడా తన సిద్ధాంతాలను సవరించుకుని పరుగుపందెంలో రెండడుగులు ముందుకే వేసి అందరినీ ఆశ్చర్యపరచింది. లోక్‌సభ ఎన్నికల ప్రణాళికలో కులగణన గురించి ఒక్కప్రస్తావన కూడా లేకుండా జాగ్రత్తపడిన బీజేపీ, బిహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునో, కాంగ్రెస్‌కు గట్టి రాజకీయ ప్రచారాస్త్రం లేకుండా చేయాలనో దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది చివర నుంచి ప్రారంభమయ్యే జనాభాగణనలో కులాలను లెక్కించటానికి మంత్రివర్గం ఆమోదముద్ర కూడా వేసేసింది. కులాలకు సంబంధించి ఏ సమాచారాన్ని సేకరిస్తారన్న దాని గురించి ఇప్పటికింకా అధికారికంగా ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. కులాల వారీగా తలలెక్కలు తేల్చినంత మాత్రాన సామాజిక, ఆర్థికస్థితిగతులపై కొత్తవెలుగులేవీ ప్రసరించవు. ఎస్సీ, ఎస్టీల గణనకు సంబంధించి ఇప్పటి వరకూ అనుసరిస్తున్న పద్ధతులను మాత్రమే ఇతర కులాల తలలెక్కల విషయంలో అనుసరిస్తే ఎవరు ఎక్కడ ఉన్నారో తెలియటం చాలా కష్టం. సంపదల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యాపరంగా ఒక కులం ముందంజలో ఉందా? బాగా వెనుకబడి ఉందా? అన్నది తెలుసుకోలేం. జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీలు కులాలవారీగా ఎంతమంది ఉన్నారో తెలుస్తుంది. వారి అక్షరాస్యతా శాతాన్ని సులువుగా తెలుసుకోవచ్చు. పట్టణ, గ్రామీణాల్లో నివసించే శాతాలనూ గ్రహించొచ్చు. ఇంకాస్త కష్టపడి కూడికలు వేయగలిగితే విద్యా స్థాయిలనూ లెక్కించవచ్చు. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగంలో ఎంతమంది పనిచేస్తున్నారో కూడా తెలుసుకోవచ్చు. ఇంతకుమించి సమాచారాన్ని తెలుసుకోలేం. కులంతో పాటు ఆర్థిక, ఉద్యోగ, విద్యా పరిస్థితులపై సర్వే చేపడితేనే కొంత సమగ్ర చిత్రం వస్తుంది. ఆస్తులు, సంపదల గురించి ప్రజలు పూర్తి సమాచారం వెల్లడించరు. అందుకే అది పరిమిత చిత్రంగానే ఉంటుంది. ఈ పరిమితి ఉన్నా బిహార్‌లో చేపట్టిన కుల సర్వేలోనే కొన్ని అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని బహిరంగపరచారు. మిగతా సర్వేల విషయంలో అదీ జరగటం లేదు. తెలంగాణలో చేపట్టిన సర్వేలో తేలిన కీలక విషయాలను ఇప్పటికీ వెల్లడించలేదు. కర్ణాటకలోనూ అదే చేశారు. రాజకీయంగా సున్నితమనుకున్న సమాచారాన్ని తొక్కిపట్టటం ఒక అలవాటుగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో, విద్యా సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను వర్గీకరించటానికి ఏర్పాటు చేసిన జస్టిస్ రోహిణీ కమిషన్ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయలేదు. అయిదున్నర ఏళ్లు కసరత్తుచేసి రూపొందించిన నివేదికను వెల్లడించటానికి రాజకీయ అవసరం ఇంకా రాలేదు. అనధికారికంగా వెల్లడైన సమాచారం ప్రకారం కేంద్ర జాబితాలో 2,633 బీసీ కులాలు ఉంటే అందులో కేవలం 40 కులాలు.. మొత్తం రిజర్వేషన్లలో 50 శాతాన్ని దక్కించుకున్నాయి. 994 కులాలు ఒక్క ఉద్యోగాన్నీ, ఒక్క విద్యా సీటునూ పొందలేదు. 1400 కులాలకు 1 శాతం కంటే తక్కువ ప్రాతినిధ్యం లభించింది. బిహార్ కులసర్వేలో వెల్లడైన విషయాలను పరిశీలించినా తేలేది అదే. అక్కడ ప్రభుత్వ ఉద్యోగాలు 20,49,370 ఉంటే 6,21,481 ఉద్యోగాల్లో ఓబీసీలు (జనాభాలో 27శాతం) ఉన్నారు. ఓబీసీల కంటే జనాభాలో ఎక్కువ ఉన్న ఈబీసీలకు (36శాతం) 4,61,725 ఉద్యోగాలు మాత్రమే దక్కాయి. మొత్తంగా చూస్తే బీసీలకు ఉద్యోగాల్లో 52శాతం వరకూ ప్రాతినిధ్యం లభించినా విడివిడి కులాల పరంగా లెక్కిస్తే నాలుగైదు కులాల ఆధిపత్యమే

# సైబర్ మోసాలకు ఏఐ విరుగుడు




టెలికమ్యూనికేషన్లు, ఇంటర్నెట్ వినియోగదారులపై రకరకాలుగా వల విసురుతున్న సైబర్ నేరగాళ్లు భారీ స్థాయిలో ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారు. డిజిటల్ అరెస్టుల పేరిట దోచుకుంటున్నారు. ఇలాంటి మోసగాళ్లకు కృత్రిమ మేధ (ఏఐ) బాగా ఉపకరిస్తోంది. ఇప్పుడీ ఉపద్రవాన్ని ఎదుర్కోవడం టెలికం రంగం ముందున్న పెద్ద సవాలు. అయితే, ఈ సమస్యను ఎదుర్కోవడానికి ఏఐనే ఆయుధంగా మార్చుకోవాల్సి ఉంది. మానవ మేధతో చేసే పనులను యంత్రాలతో, అల్గోరిథమ్‌లతో చేయించడానికి తోడ్పడేదే ఏఐ. యంత్రాల్లో మానవ మేధను పోలిన నైపుణ్యాన్ని చొప్పించడం ఏఐ పని. అది ఇప్పటికే మానవుడికి తెలిసినదానికి మరింత పదునుపెట్టి ఉపయోగించుకోవడానికి తోడ్పడుతుందే తప్ప తెలియనిదాన్ని, కొత్త విషయాలను ఆవిష్కరించలేదు. మనిషి చాలా శ్రమించి, ఎంతో జాగ్రత్తగా చేయాల్సిన పనులను ఏఐ వేగంగా అవలీలగా చేసేయగలదు. అయితే, అవి ఎక్కువగా రొటీన్‌గా చేసే పనులే ఉంటాయి. డబ్బు, అధికారాలను మంచికీ చెడుకీ ఉపయోగించగలిగినట్లే- ఏఐని నిర్మాణాత్మక కార్యాలకూ, వినాశకర పనులకూ వాడొచ్చు. ఈ క్రమంలోనే సైబర్ నేరగాళ్లు జనాన్ని లాఘవంగా దోచుకోవడానికి ఏఐని దుర్వినియోగం చేస్తున్నారు. అయితే, అలాంటి నేరగాళ్ల ఆట కట్టించడానికి కృత్రిమ మేధ అంతకన్నా సమర్థంగా ఉపకరిస్తుంది.

### డిజిటల్ ఇంటెలిజెన్స్...

కేంద్ర టెలికం విభాగంలో వైర్‌లెస్ ప్లానింగ్, సమన్వయ విభాగ ఛత్రం కింద రేడియో ఫ్రీక్వెన్సీలను కేటాయించే స్థాయీ సలహా సంఘం(శాక్ఫా) ఒకటుంది. అది టెలికం స్పెక్ట్రమ్ నిర్వహణకు, అనుమతుల ప్రక్రియ వేగవంతానికీ ఏఐని ఉపయోగిస్తోంది. భారతదేశంలో వైర్‌లెస్ సర్వీసులకు గిరాకీ పెరిగిపోతున్న ఈ సమయంలో శాక్ఫా తన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తోంది. దేశంలో వినియోగదారుల సంఖ్య ఎక్కడ ఎక్కువగా ఉందో నిర్ధారించి అక్కడ కొత్త సెల్ టవర్ల ఏర్పాటుకు ఏఐ తోడ్పడుతుంది. టెలికం టవర్ల పరిస్థితి ఎలా ఉందో కనిపెట్టడానికి ఏఐ చోదిత డ్రోన్లు ఉపకరిస్తాయి. స్మార్ట్ స్పెక్ట్రమ్ మేనేజ్‌మెంట్‌కు ఏఐ కీలకమవుతుంది. విమానాశ్రయాల దగ్గర్లో ఎంత ఎత్తులో టవర్లు నిర్మించాలో ఏఐ సలహాలిస్తుంది. తద్వారా విమాన ప్రమాదాలను నివారిస్తుంది. నెట్‌వర్క్ పనితీరు సమర్థంగా ఉండేలా చూడటానికీ, విద్యుత్ కోత, అంతరాయాల గురించి ముందే హెచ్చరించడానికీ, నివారించడానికి కూడా ఏఐ తోడ్పడుతుంది. ఖాతాదారులకు ప్రత్యేక సేవలు అందించడమే కాదు, వైర్‌లెస్ నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులను అడ్డుకుంటుంది. ఫోర్జరీని, నకిలీ పత్రాలతో ఫోన్ కనెక్షన్లను తీసుకున్నవారిని వేగంగా కనిపెట్టడానికి టెలికం విభాగం ఏఐ, బిగ్‌డేటాలను ఉపయోగిస్తోంది. 2025 ఆగస్టులో అలా 82 లక్షల కనెక్షన్లను గుర్తించి తొలగించింది. సైబర్ నేరగాళ్లు భారతీయ ఫోన్ నంబర్లతో విదేశాల నుంచి కాల్స్ చేసి మనవాళ్లను మోసగిస్తున్నారు. ఆ కాల్స్‌ను గుర్తించి నిరోధించే పద్ధతిని టెలికం శాఖ, టెలికం సర్వీస్ ప్రొవైడర్లు రూపొందించారు. ఇలాంటి నేరాలను నివారించడానికి టెలికం విభాగం డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాం(డీఐపీ)ను ప్రారంభించింది. ప్రస్తుతం రిజర్వు బ్యాంకుతోపాటు పలు బ్యాంకులు, పోలీసు, భద్రతా విభాగాలు, టెలికం సర్వీసు ప్రొవైడర్లు (టీఎస్పీ), ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్(ఐ4సీ)తోపాటు మొత్తం 540 సంస్థలు డీఐపీలో చేరాయి. సైబర్ నేరాల గురించి హెచ్చరించడానికి టెలీకమ్యూనికేషన్ల విభాగం టెలికం సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (టీఎస్‌వోసీ)ను నెలకొల్పింది. ఫిషింగ్ కాల్స్, నకిలీ ఎస్‌ఎంఎస్‌లను నిరోధించడానికి ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లను ఉపయోగించాల్సిందిగా ట్రాయ్ టెలికం కంపెనీలకు సూచించింది. 2020 జనవరి 10న ప్రారంభమైన ఐ4సీ సైబర్ నేరాలపై పోరులో పోలీసు, ఇతర భద్రతా సంస్థలతో చేతులు కలిపి పనిచేస్తోంది. టీఎస్పీలు నియోగించిన ఏఐ యంత్రాంగం 2024సెప్టెంబరు-2025జూన్ మధ్య 4,830 కోట్ల స్పామ్ కాల్స్‌ను గుర్తించి, 3.20లక్షల బోగస్ లింకులను అడ్డుకుంది. 2025 సెప్టెంబరు నుంచి ఆర్ జియో, ఎయిర్ టెల్ సంస్థల ఏఐ ఆధారిత యంత్రాంగాల చలవతో ఖాతాదారులకు సైబర్ మోసాల వల్ల నష్టాలు 68.7 శాతం తగ్గాయి. మరో టెలికం సంస్థ వీఐ 25 కోట్ల మోసపూరిత ఎస్‌ఎంఎస్‌లను అడ్డుకుంది. 2025 మధ్య నుంచి బీఎస్‌ఎన్‌ఎల్ జాతీయ యాంటీ స్పామ్, యాంటీ ఫిషింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. బీఎస్‌ఎన్‌ఎల్‌తో క్లౌడ్ కమ్యూనికేషన్ల ప్రొవైడర్ టాన్లా చేతులు కలిపింది. టెలికం రంగంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలన్నీ సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడానికి తమ స్థాయిలో కృషి చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కాలర్ ఐడీ, కాలింగ్ నేమ్ ప్రెజెంటేషన్ (సీనాప్) సౌకర్యాలను ప్రవేశపెట్టనుంది.

పెట్టుబడులు అవసరం

ఈ ఏడాది అక్టోబరులో దిల్లీలో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, 6జీ, శాటిలైట్ కమ్యూనికేషన్లు, టెలికం, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ ఉత్పత్తిలో, సైబర్ నేరాల నిరోధంలో భారత్ పురోగతిని వివరించారు. డిజిటల్ అంతరాలను అధిగమించడానికి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఏదిఏమైనా ఏఐలో భారతీయ టెలికం రంగం పురోగమించాల్సింది ఎంతో ఉంది. ఏఐ మౌలిక వసతుల సృష్టికి భారీ పెట్టుబడులు అవసరం. ఏఐ, మెషీన్ లెర్నింగ్‌లలో నిపుణ సిబ్బంది కొరతను తీర్చాలి. 2024లో సైబర్ మోసాల వల్ల భారతీయులు సుమారు రూ.22,845 కోట్లు నష్టపోయారు. అంతకుముందు ఏడాదిలో కోల్పోయింది రూ.7,465 కోట్లు. అంటే ఒక్క ఏడాదిలో 206 శాతం ఎక్కువ సొమ్మును మోసగాళ్లు కాజేశారన్న మాట. పరిస్థితి ఇలాగే ఉంటే ఈ ఏడాది భారతీయులు నష్టపోయే మొత్తం రూ.1.2 లక్షల కోట్లకు పైగానే ఉంటుందని కేంద్ర హోంశాఖ తెలిపింది. ప్రభుత్వం, మీడియా సంస్థలు ఎంతగా హెచ్చరిస్తున్నా విద్యావంతులు కూడా సైబర్ నేరగాళ్ల బారిన, డిజిటల్ అరెస్టుల ఉచ్చులో చిక్కుకుంటుండటం శోచనీయం. ఇలాంటి మోసాలను ముందుగానే గుర్తించి నివారించడానికి ఏఐని మరింత సమర్థంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

# అమెరికా ఆర్థికానికి సౌదీ 'చమురు'



పశ్చిమాసియాలో కీలక పరిణామాలు సంభవిస్తున్న వేళ సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా యాత్ర జరిపారు. రెండు దేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు అలా రంగం సిద్ధమైంది. ఎంబీఎస్‌కు వాషింగ్టన్‌లో ఘన స్వాగతం లభించడం, సౌదీ పట్ల అమెరికా వైఖరిని చాటిచెప్పింది. పశ్చిమాసియాలో పాగా వేయడానికి చైనా ప్రయత్నిస్తుండటంతో సౌదీ తన పట్టు నుంచి జారిపోకుండా అమెరికా జాగ్రత్త పడుతోంది. మొదటి నుంచీ సౌదీ-అమెరికా సంబంధాలకు చమురు వ్యాపారమే పునాది. చమురును డాలర్లలో విక్రయించడం అమెరికాకు లాభదాయకంగా ఉంటూ వస్తోంది. దీనికి ప్రతిగా సౌదీకి అమెరికా రక్షణ ఛత్రం అందించింది. ఇది ఉభయులకూ ప్రయోజనకరమైన బంధం. కానీ కొన్నేళ్లుగా ద్వైపాక్షిక సంబంధాలలో అనిశ్చితి చోటుచేసుకుంది. అమెరికా పూర్వ అధ్యక్షుడు బైడెన్ సౌదీ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపిస్తూ ఆ దేశాన్ని దూరంపెట్టినట్లుగా వ్యవహరించారు. తరవాత సౌదీ పర్యటనకు వెళ్లినా రెండు దేశాల మధ్య మునుపటి సౌహార్ద భావం కొరవడింది. అయినా ఆచరణీయ దృక్పథంతో, వ్యాపార మనస్తత్వంతో, భవిష్యత్తుపై దృష్టితో ఎంబీఎస్ తెగేదాకా లాగకుండా సంయమనం పాటించారు. చమురుపై ఆధారపడటం తగ్గించి సౌరశక్తి, కృత్రిమ మేధ సాయంతో సౌదీని ఆధునిక ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో విజన్-2030ని చేపట్టారు. దాని కింద పలు మెగా ప్రాజెక్టులు చేపట్టారు. అవన్నీ విజయవంతంగా పూర్తికావాలంటే అమెరికా, ఐరోపా, చైనా వంటి దేశాలతో సహకారం, ఆర్థిక భాగస్వామ్యం తప్పనిసరి అని ఎంబీఎస్‌కు తెలుసు. బైడెన్ తరవాత అధికారంలోకి వచ్చిన ట్రంప్‌ది కూడా వ్యాపార మనస్తత్వం కావడంతో ఇరుపక్షాల మధ్య సహజంగానే సాన్నిహిత్యం ఏర్పడుతోంది.

### ట్రంప్ పశ్చిమాసియా అజెండా

గాజాలో ఇజ్రాయెల్-హమాస్ పోరును ముగింపజేయడం, ఇరాన్ అణ్వస్త్ర తయారీ సామర్థ్యాన్ని దెబ్బతీయడం ట్రంప్ లక్ష్యాలు. తదనుగుణంగా ఆయన దృఢమైన చర్యలు తీసుకున్నారు. వైరి వర్గాలను సంప్రదింపులకు దిగేలా ఒత్తిడి చేశారు. అబ్రహాం ఒప్పందాలను అమలు చేయడం, ఇండియా పశ్చిమాసియా ఆర్థిక నడవా(ఐమెక్) ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం ట్రంప్ అజెండాలో ముఖ్యభాగాలు. పశ్చిమాసియాలో తన అజెండా అమలుకు అల్లుడు జేరెడ్ కష్నర్‌నూ, మాజీ దౌత్యవేత్త స్టీవెన్ విట్కాఫ్‌నూ నియమించారు. బైడెన్ హయాంలో పశ్చిమాసియాలో కోల్పోయిన అమెరికా పలుకుబడిని పునరుద్ధరించడానికి వీరు తెరవెనక కృషి చేశారు. వారి ప్రయత్నాలు తాత్కాలికంగా ఫలించినట్లే కనిపిస్తున్నాయి. కానీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పాలస్తీనాకు నిజమైన స్వయంప్రతిపత్తిని ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో గాజా యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గాజా పునర్నిర్మాణం కోసం ట్రంప్ రచించిన ప్రణాళికలకు ఇజ్రాయెల్ అంతర్గత రాజకీయాలు అడ్డుతగులుతున్నాయి. గాజాలో శాంతి సాధనకు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఐరాస భద్రతా మండలి ఆమోదించింది. ఈ క్రమంలో శాంతి స్థాపనకు ట్రంప్ ప్రయత్నాలు ఫలిస్తాయా అన్నది వేచిచూడాలి. గతంలో సౌదీ-ఇజ్రాయెల్ సంబంధాలు మెరుగుపడితేనే, సౌదీ-అమెరికా బంధం బలోపేతం అవుతుందనన్నట్లుగా వాషింగ్టన్ భావించేది. ట్రంప్ ఆ లంకెను తెంచేశారు. ఇజ్రాయెల్‌తో సంబంధాల మెరుగుదల అనేది ఇప్పట్లో సాధ్యమయ్యేది కాదని ఎంబీఎస్ అమెరికా పర్యటనలో తేల్చేశారు. హమాస్‌తో యుద్ధం విషయంలో పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ పట్ల వ్యతిరేకత తగ్గకపోవడమే ఇందుకు కారణం. ప్రభుత్వాలు ఇజ్రాయెల్‌తో సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చుకోవాలని అభిలషిస్తున్నా ప్రజాభిప్రాయం కారణంగా కుదరకపోవచ్చు. అందుకే నేరుగా అమెరికాతో సంబంధాల బలోపేతానికే ఎంబీఎస్ అగ్రప్రాధాన్యం ఇస్తున్నారు. ట్రంప్ కూడా ఈ వాస్తవాన్ని అంగీకరించారు.

### ఉభయతారకంగా...

కృత్రిమ మేధ(ఏఐ), సెమీకండక్టర్ల వంటి అధునాతన సాంకేతికతల సముపార్జనకు సౌదీ అరేబియా ఆసక్తిగా ఉంది. చమురు సంపన్న సౌదీ నుంచి భారీ పెట్టుబడులను అమెరికా ఆశిస్తోంది. చమురుతో వచ్చే సంపాదనపైనే ఆధారపడితే చాలదని గ్రహించిన ఎంబీఎస్ అమెరికా టెక్ పరిశ్రమల్లో పెట్టుబడులకు అంగీకరించారు. అగ్రరాజ్యంతో రక్షణ బంధాన్ని పెంచుకోవాలని నిశ్చయించారు. సౌదీ పెట్టుబడులకు ప్రతిగా అత్యాధునిక ఎఫ్-35 యుద్ధ విమానాల విక్రయానికి ట్రంప్ సుముఖంగా ఉన్నారు. దోహాలో హమాస్ నాయకులపై ఇజ్రాయెల్ దాడి, ఇరాన్ ముప్పును దృష్టిలో ఉంచుకుని స్వీయరక్షణకు ఎఫ్-35లు అవసరమేనని సౌదీ భావిస్తోంది. అది నెరవేరే రోజు సమీపిస్తోంది. ఏఐ, చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సెంటర్లకు నెలవులుగా రూపాంతరం చెందాలని సౌదీ అరేబియా, యుఏఈ ఆశిస్తున్నాయి. ఈ రూపాంతరీకరణ చైనా ద్వారా కాకుండా తన ద్వారానే జరగాలని అమెరికా భావిస్తోంది. దానికి అన్ని రకాలుగా తోడ్పడతానని సౌదీకి భరోసా ఇచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా గత అధ్యక్షులకు భిన్నంగా ట్రంప్ పశ్చిమాసియాకు మళ్లీ అగ్ర ప్రాధాన్యం కల్పిస్తున్నారు.

# కోరుకుందాం మనసారా!



పుట్టిన రోజని కాస్త తొందరగా లేచి, తయారయ్యి, దగ్గర్లోని గుడికెళ్లి దర్శనం చేసుకున్నాను. గుడిమెట్ల మీద కూర్చుని కొబ్బరి ముక్కను నోట్లో వేసుకుంటూ అటువైపు చూశాను. పెళ్లై వారం కూడా అయినట్లు లేదు. పసుపు రాసుకున్న ఆ అమ్మాయి కాళ్లు పచ్చగా పసిడి రంగులో మిలమిలలాడుతున్నాయి. గంధం పూసిన బుగ్గలు నిగనిగా మెరుస్తున్నాయి. జడ పొడవునా కనకాంబరాలు కళకళలాడుతున్నాయి. భుజం చుట్టూ చేయి వేసి అతడేదో అన్నాడు, సిగ్గు బరువు మోయలేక ఆమె కళ్లు రెండూ కిందికి వాలిపోయాయి. అన్యోన్యంగా ఉన్న ఆ జంటను చూడగానే మనసులో ఒకలాంటి హాయి! సంతకు వెళ్లి కావాల్సిన కూరగాయలన్నీ కొనుక్కుని ఇంటిముఖం పట్టాను. రోడ్డుకు అవతలివైపు మరో జంట కనిపించింది. మూడేళ్ల కూతుర్ని భుజాల మీద కూర్చోబెట్టుకుని, కింద పడకుండా ఒక చెయ్యి ఆమె వీపు మీద వేసి, మరో చేత్తో కిరాణా సామాను ఉన్న సంచిని పట్టుకున్నాడు భర్త. అతని పక్కనే తలపైన చిన్న కట్టెలమోపుతో చంకలో బుడ్డోణ్ని ఎత్తుకుని, మరో చేత్తో టిఫిను డబ్బా పట్టుకుని ఉంది భార్య. మొక్కజొన్న పొత్తులు అమ్ముతున్న ముసలావిడ దగ్గర బేరమాడుతున్నారు. బాధ్యతా బంధమూ పెనవేసుకున్నట్లున్న ఆ కుటుంబాన్ని చూడగానే కడుపు నిండిపోయింది! రోజంతా ప్రయాణం చేసి అలసిపోయి ఉన్న సూర్యుణ్ని సాగనంపడానికి వాకింగ్ పేరు చెప్పి చెరువు గట్టునున్న పార్కుకు వెళ్లాను. అటునుంచి ఇటు, ఇటునుంచి అటు రెండు రౌండ్లు నడిచి ఒక బెంచీలో కూలబడ్డాను. వారాంతం అనేమో ఫోన్లకి సెలవిచ్చి చాలా మందే పార్కుకు వచ్చారు. చిన్న చిన్న పిల్లలు, రంగు రంగుల దుస్తుల్లో సీతాకోక చిలుకలల్లే తుళ్లుతున్నారు. బుజ్జి బుజ్జి పాదాలకు బుల్లి బుల్లి బూట్లు వేసుకుని, అడుగేసినప్పుడు అవి కీచు కీచుమంటుంటే ఇంకొంచెం హుషారుగా పరుగులు పెడుతున్నారు. వారిని మురిపెంగా చూసుకుంటున్న అమ్మానాన్నల ఆనందం చూడగానే, అప్పటివరకూ అలసిన శరీరం సేదతీరినట్లు అనిపించింది. పక్క బెంచీ వైపు చూద్దును కదా డెబ్భైల్లో ఉన్న ఒక జంట... ప్రశాంతంగా కూర్చుని కబుర్లు చెప్పుకొంటూ వేయించిన వేరుశనగ పప్పు కొనుక్కుని తింటున్నారు. అది చూసి నా కడుపు ఇంకా నిండిపోయిందనుకోండి! గుళ్లో పడుచు జంటతో మొదలుపెట్టి పార్కులో పిల్లలూ పెద్దల వరకూ ఎంతో సహజాతిసహజంగా ఉన్న ఆ దృశ్యాలను చూసినప్పుడు కలిగిన మానసిక అనుభూతిని మాటల్లో చెప్పలేం. ఎక్కడైనా, ఎవర్ని చూసినా మనకలాంటి అనుభూతి కలిగినప్పుడు వాళ్లందరూ చల్లగా ఉండాలని, వారి అనుబంధం కలకాలం ఉండిపోవాలని, సంతోషం వారి గుండెల్లో ఎప్పటికీ నిండిపోవాలని ఒకసారి మనసారా కోరుకుందాం. మనకోసం కాకుండా పక్కవాళ్ల కోసం కోరుకున్న కోరిక తప్పక నెరవేరుతుందట. మనం కూడా ఏదో ఒక రోజు, ఎవరికో ఒకరికి పక్కవాళ్లం అవుతాం కదా! ఏమంటారు?

# కరెంట్ షాక్ తగిలి కార్మికుడు మృతి



గాజువాక /విశాఖపట్నం: **అక్షర విజేత** :పెదగంట్యాడ జీవీఎంసీ డంపింగ్ యార్డ్ లో విద్యుత్ పనులు చేస్తుండగా ఔట్సోర్సింగ్ ఉద్యోగి షాక్ తగిలి మృతి చెందాడు. వన్ టౌన్ ఏరియాకు చెందిన సిహెచ్ త్రినాధ్ డంపింగ్ యార్డ్ లో సోమవారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పనులు చేస్తుండగా షాక్ తగిలింది.దీనిపై గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

# నిరసన దినాన్ని జయప్రదం చేయండి



తాడేపల్లిగూడెం **అక్షర విజేత** :పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:కేంద్ర కార్మికసంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు బుధవారం చేపట్టే జాతీయ నిరసనదినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎఐటియుసి నాయకులు పిలుపు ఇచ్చారు. ఎఐటియుసి తాడేపల్లిగూడెం ఏరియా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన వివిధ కార్మిక సంఘాల సమావేశాలలో నాయకులు మాట్లాడారు. సి.డబ్ల్యు.సి. గోడౌన్స్ , పడాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన సమావేశాలకు ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీరాజు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనా కాలంనుండి నేటివరకూ గత నూట ఐదు ఏళ్ళుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసి నాలుగు



కార్మికకోడ్లను అమలులోకి తెచ్చిందని, దాంతో కార్మికులు యజమానులకు బానిసలుగా మారతారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా నవంబర్ 26న నిర్వహిస్తున్న జాతీయ నిరసన దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ కార్మిక సంఘాలతో చర్చించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా కార్మికకోడ్లను అమలు చేయడం దారుణ మన్నారు. ఉద్యోగ కార్మిక వర్గాలనుండి ఎదురవుతున్న తీవ్ర ఆగ్రహావేశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికకోడ్లను ఉపసంహరించి , కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగహక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో కార్మికులు పాల్గొనాలని కోరారు.

# సనాతన ధర్మాన్ని ఆచరించాలి ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం **అక్షర విజేత** :పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రజలందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాలని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం 11వార్డు సత్యవతి నగర్ లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 33 వ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరించారు. డిసెంబర్ 12 నుంచి 17 వరకు అమ్మవారి వార్షికోత్సవాలు జరుగుతాయని,ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అన్నారు. కనకమహాలక్ష్మి అమ్మవారి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక సాంస్కృతిక,ఉత్సవాల ద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ల గోపికృష్ణ, కార్యదర్శి యాదాల శివాజీ నాయుడు, కోశాధికారి బుర్ర మురళీధర్, పైబోయిన రఘు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం



ఎడ్లపాడు **అక్షర విజేత** : యడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో నవంబర్ 27.2024 ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుంది. అందరు ఎంపీటీసీ, జడ్పీటీసీ వారీ సభ్యులు,సర్పంచులు, గ్రామ, మండల నాయకులు పాల్గొనాలని ఎడ్లపాడు ఎంపీడీవో హేమలతాదేవి ప్రకటనలో తెలిపారు.

## పేట ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రతిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం..



చిలకలూరిపేట **అక్షర విజేత** : చిలకలూరిపేట పట్టణంలో గత ఆదివారం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రతిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా ఆర్టీసీ ఉద్యోగులు మరియు వృద్ధుల కోసం కంటి వైద్య శిబిరంనిర్వహించారు.ఈ శిబిరంలో శంకర వైద్యశాల వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు.పరీక్షల్లో కంటి ఆపరేషన్ అవసరమని తేలిన వారిని శంకర వైద్యశాలలో శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసి, సురక్షితంగా ఆస్పత్రికితరలించారు. శస్త్రచికిత్స పూర్తయినఅనంతరం రోగులను క్షేమంగా తిరిగి చిలకలూరిపేటకు తరలించి,ఆర్టీసీబస్టాండ్ వద్ద వారి గమ్యస్థానాలకు సౌకర్యవంతంగా చేర్చేలా శ్రద్ధ చూపారు.ఈ శిబిరం సఫలీకృతం కావడానికి క్యాంపు కన్వీనర్ కంచర్ల శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ ఉద్యోగులు మరియు వృద్ధులు ఈ సేవలపైసంతోషం వ్యక్తం చేశారు

## ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 52 ఏకరాల్లోని టిట్కో హౌస్ కిసమస్యలను పరిష్కరిస్తామని తెలియజేసినమున్సిపల్ చైర్మన్ షేక్.రఫ్వాని జనసేన నాయకులు రాజా రమేష్ ,





చిలకలూరిపేట **అక్షర విజేత** :చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రివర్యులు మన శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 52 ఏకరాల్లోని టిట్కో హౌస్ కి సంబంధించి అక్కడ నివసిస్తున్న వారి సమస్యలను తెలుసుకొని ఎల్లుండి శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలన్నీ త్వరగతిన పరిష్కరిస్తామని తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ షేక్.రఫ్వాని జనసేన నాయకులు రాజా రమేష్ , మరియు మున్సిపల్ సిబ్బంది టిట్కో ఏఈ మరియు చిట్కో సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చోరి కేసును ఛేదించిన నాదెండ్ల ఎస్సై పుల్లారావు



గణపవరం **అక్షర విజేత** :గణపవరం దేవస్థానంలో సొత్తు చోరి చేసిన దుండగులు ను అరెస్ట్ చేసిన నాదెండ్ల పోలీసులు ఇద్దరు వ్యక్తులు ని అరెస్ట్ చేసి ..చిలకలూరిపేట కోర్టు లో ప్రవేశ పెట్టిన పోలీసులు ఇద్దరికి 14 రోజులు రిమాండ్ విధించిన న్యాయమూర్తి 4 కేజీల బరువైన మూడు వెండి కిరిటాలు చోరి కేసులో నిందితులకు 14 రోజులు రిమాండ్

## నూతన గృహప్రవేశానికివిచ్చేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ లలితమ్మ , సోమేపల్లి వెంకట సుబ్బయ్య .



చిలకలూరిపేట **అక్షర విజేత** :ప్రముఖ వైద్యులు అమ్మ దంత వైద్యశాల అధినేత, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు పేర్ని కృష్ణమోహన్ చిలకలూరిపేట పట్టణంలోని పండరీపురం నందు నూతనంగా నిర్మించుకున్న గృహానికి ఈరోజు గృహప్రవేశ వేడుక జరిగిన సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం జరుగుచుండగా ఆవేడుకకు హాజరై కృష్ణ మోహన్ - కవిత ను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ లలితమ్మ , సోమేపల్లి వెంకట సుబ్బయ్య ...ఈ వేడుకలో వారివెంట పమిడి శ్రీనివాస్ ,గేరా లింకన్ , గ్రంధి ఆంజనేయులు ,కూనల సత్యం , షేక్ కరిముల్లా తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ ఇంటి స్థలం కోసం మహిళలు ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి



పాయకరావుపేట, **అక్షర విజేత** :ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట పట్టణం సహా మండల పరిధిలో నివాసిత ఇంటి స్థలం లేని అర్హులైన మహిళలు ఈనెల 30వ తేదీలోగా తమ గ్రామాల పరిధిలోని సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలనిమండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్(పద్దు),పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు లు సంయుక్తంగామంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు.వాస్తవంగా ఇంటి స్థలం లేని కుటుంబాలకు ప్రభుత్వం3 సెంట్లు స్థలం మంజూరు చేయనున్నందున ఇంటి మహిళా యజమానులు ఆధార్ సహా రేషన్ కార్డ్ లతో సంబంధిత గ్రామాల పరిధిలోని సచివాయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవంగాఇంటి స్థలం లేని లబ్ధిదారులు మాత్రమే ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్(పద్దు),పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు లు కోరారు.

# జీలుగుమిల్లి లో పశువుల లారీ పట్టివేత



జీలుగుమిల్లి **అక్షర విజేత** :ఏలూరు జిల్లా జీలుగుమిల్లి లోశ్రీకాకుళం జిల్లా పలాస నుండి అక్రమంగా హైదరాబాద్ కు 70 ఆవులను తరలిస్తువునా లారీ ని పట్టుకున్న ఎస్ ఐ వాసం. క్రాంతికుమార్ సిబ్బంది. లారి లో వున్న ఇద్దరి పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నరు.



## శ్రీరాంపురంలో అధిక ధరకు విక్రయిస్తున్న 8 అక్రమ మద్యం సీసాలు సీజ్ :

### వ్యక్తిపై కేసు నమోదు



పాయకరావుపేట ,(అక్షర విజేత):మండలంలోని శ్రీరాంపురం గ్రామ శివారు ప్రాంతంలో అధిక ధరకు విక్రయించేందుకు అక్రమంగా నిల్వచేసిన 8 మద్యం సీసాలను సీజ్ చేసి ఈ నేరంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ నాయుడు బాబు తెలిపారు. స్థానిక ఏఎస్ఐ కు ముందుగా వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఏఎస్ఐ నాయుడు బాబు మంగళవారంతమ పోలీస్ సిబ్బందితో నేర స్థలానికి తరలి వెళ్లగా అక్కడ ఈ విషయాన్ని గమనించిన ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అతన్ని పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో నిందితుని వద్ద ఎటువంటి రసీదులు లేకుండా అక్రమంగా అధిక ధరకు విక్రయించుటం కోసం బెంగళూరు విస్కీ180 ఎంఎల్ సీసాలు నాలుగు,ట్రాపికోనా విఎస్ఓపి బ్రాందీ 180 ఎంఎల్ సీసాలు నాలుగు వెరసి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న ఉత్తర్వు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాయుడు బాబు తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 28 మంది మావోయిస్టుల లొంగుబాటు



**అక్షర విజేత** :: మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. వరుస ఎన్కౌంటర్లు, లొంగుబాట్లతో సతమతం అవుతున్న పార్టీకి.. మరోసారి పార్టీ సభ్యుల లొంగుబాటు కోలుకోలేని దెబ్బ తగిలినట్లైంది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పుర్ జిల్లా పోలీస్ హెడ్ ఆఫీసులో మంగళవారం 28 మంది మావోయిస్టులు భద్రతా బలగాల ముందు లొంగిపోయారు. వీరిలో మాడ్ డివిజన్ కమిటీ సభ్యులు, పీఎల్‌జీఏ, ఏరియా కమిటీ సభ్యులు, మిలటరీ దళం కమాండర్, ఎల్ఓఎస్, జనతానా సర్కార్ సభ్యులు ఉన్నారు. హిడ్మా ఎన్‌కౌంటర్.. బస్తర్ అడవుల్లో మైనింగ్ షురూ! ఆదివాసీ మహిళ వీడియో వైరల్దండకారణ్య ప్రాంతంలో కీలక పాత్ర పోషించిన ఈ 28 మందిపై మొత్తం రూ.89 లక్షల రివార్డు ప్రకటించి ఉన్నట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బస్తర్ డివిజన్‌లో 287 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు వెల్లడించారు.ద

# హోంవర్క్ చేయలేదని 4 ఏళ్ల బాలుడిని చెట్టుకు వేలాడదీసిన టీచర్లు



**అక్షర విజేత** : నాలుగేళ్ల చిన్నారి అనికూడా చూడకుండా చెట్టుకు వేలాడదీశారు ఓ స్కూల్ టీచర్లు. ఛత్తీస్ గఢ్ లోని సూరజ్ పూర్ జిల్లాలో ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. హోంవర్క్ చేయలేదని ఇద్దరు టీచర్లు నాలుగేళ్ళ బాలునిపై సైకోల్లా ప్రవర్తించారు. చదువుతున్న ఆ పిల్లాడి షర్టుకు తాడును కట్టి స్కూల్ ఆవరణలో ఉన్న చెట్టుకు వేలాడదీశారు. భయంతో దిక్కులు పిక్కటిల్లేలా ఏడుస్తున్నా వదిలేయకుండా పక్కనే నిలబడి నవ్వుతూ రాక్షసానందం పొందారు.అయితే ఈ ఘటనను స్కూల్ సిబ్బందిలో ఒకరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆ వీడియో కాస్త వైరల్ అవడంతో అధికారులు సీరియస్ అయ్యారు. పిల్లాడిని చెట్టుకు వేలాడదీసిన టీచర్లను సస్పెండ్ చేయడమే కాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయునికి నోటీసులు జారీ చేశారు. కాగా టీచర్లకు మానవత్వం లేదని నెటిజన్లు మండిపడుతున్నారు.

## అతని ద్వారానే ఐ బొమ్మ రవిని ట్రాప్.. కీలక విషయాలు వెల్లడించిన పోలీసులు




**అక్షర విజేత** :/ డైనమిక్ బ్యూరో: ఐ బొమ్మ కేసులో రవికి సంబంధించి పేలు కీలక విషయాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. రవిని ఐదు రోజుల పాటు పోలీసులు తమ కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ నేపథ్యంలో మంగళవారం సైబర్ క్రైమ్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ ఈ కేసుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో కీలక విషయాలు వెల్లడించారు. రవి సినిమాల పైరసీతో పాటే బెట్టింగ్ ప్రమోషన్ కూడా చేశారని గేమింగ్, బెట్టింగ్ యాప్ ద్వారా రవికి డబ్బులు వచ్చేవన్నారు. యాడ్ బుల్ అనే బెట్టింగ్ కంపెనీ రవికి చెందినదేనని ఈ కంపెనీకి డాలర్ల రూపంలో డబ్బ వచ్చేదని తెలిపారు. రవి సర్వర్లన్నీ నెదరలాండ్స్‌లో ఉన్నాయని రవి టీం ఇంకా కరేబియన్ దీవుల్లోనే ఉందన్నారు. హైదరాబాద్, వైజాగ్‌లో రవి ఆస్తుల్ని గుర్తించాం. ఇప్పటిదాకా రూ.3 కోట్లు సీజ్ చేశామని చెప్పారు. రవి సోలో లైన్ జీవిస్తున్నారని అమెరికాలో ఆయన సోదరి ఉంటోంది. ఆమెకు గాని కుటుంబ సభ్యులకు గానీ రవి డబ్బులు పంపించినట్లు ఎక్కడా ఆధారాలు లభించలేదన్నారు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయని మూవీరూల్జ్, తమిళ్ఎంవీ లాంటి పలు పైరసీ వెబ్‌సైట్లు నడుస్తున్నాయని చెప్పారు. వీటి నుంచి రవి సినిమాలను సేకరించేవాడని తెలిపారు. వాటి క్వాలిటీ సరిగా లేకుంటే క్వాలిటీ పెంచుకునే సాఫ్ట్ వేర్ కూడా రవి వద్ద ఉందన్నారు.రవిని పట్టించింది భార్య కాదు.. అతని వల్లే పట్టుకున్నాం:రవిని పోలీసులు పట్టుకోవడం వెనుక అతడి భార్య టిప్ అందించారని వస్తున్న సమచారారాన్ని అడిషనల్ సీపీ ఖండించారు. రవి భార్య మాకు ఇప్పటి వరకు కాంటాక్ట్ లో లేరని నిజానికి రవి మాకు దొరుకుతాడనే గ్యారెంటీ కూడా లేకుండేనని చెప్పారు. పోలీసులకు రవి చాలెంజ్ చేశాక ఒక్కొ లీడ్ ను విశ్లేషించుకుంటూ వెళ్తున్న క్రమంలోరవికి నిఖిల్ అనే మిత్రుడు ఉన్నాడని అతడి నంబర్ మాకు దొరికిందని దాన్ని విశ్లేషించడం ద్వారా రవి దొరికాడన్నారు. ఐ బొమ్మ, బొప్పం వెబ్ సైట్ కు ఈ నిఖిల్ డిజైన్లు చేశారని తెలిపారు. రవిని పట్టుకోవడం వెనుక పోలీసుల కృషి మాత్రమే ఉందని ఎవరు మాకు సమాచారం ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో రవికి వస్తున్న మద్దతు తమకు తెలియదని సీపీ చెప్పారు. రవికి మద్దతు తెలుపుతున్నారనే వారు ఐ బొమ్మలో ఉచితంగా సినిమాలు చూడవచ్చు. ఒక సినిమా చూస్తే రూ. వెయ్యి పోతుందేమో కానీ మీ లక్షల విలువైన వ్యక్తిగత డాటా వారి చేతుల్లోకి వెళ్తోందని ఇది గమనించాలన్నారు. రవి ప్రతివారం ఒక్కో దేశానికి ట్రావెల్ చేసేవాడని అతనికి జాబ్ చేసే ఉద్దేశం లేదని ఈజీ మనీ కోసమే ఈ విధానాన్ని ఎంచుకున్నట్లు తమతో చెప్పాడన్నారు. రవిపై ఉన్న మిగతా కేసులపై పీటీ వారెంట్ వేస్తామన్నారు. ఒక సందర్భంలో గెట్టింగ్ అప్ అనే యాప్?లో హోస్టింగ్ కు సంబంధించి సైబర్ ఇన్ స్పెక్టర్ మెయిల్ పెడితే దానికి రవినే బ్యాక్ ఎండ్లో సమాధాం ఇచ్చారని సీపీ తెలిపారు. అయితే మీ వద్ద ఏం ఆధారాలు ఉన్నాయని తమనే ప్రశ్నించాడు. దాంతో తమకు సందేహం కలిగి రివర్స్ ఇంజనీరింగ్ చేయడంతో అతడు దొరికాడన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదు.. అధికారులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలుమూడు బొమ్మల్లో 'ఐ బొమ్మ':బొమ్మ, బప్పం వెబ్ సైట్ల డొమైన్లను రవి తన క్రెడిట్ కార్డు, ఈమెయిల్ ఐడీలను ఉపయోగించాని పోలీసులు తెలిపారు. దీని వల్ల ఐ బొమ్మ, బప్పం వెబ్ సైట్లు తనవి కాదని తప్పించుకోలేదన్నారు. ఐబొమ్మలో సినిమా చూద్దామని వెళ్తే ఓపెన్ చేసే యూజర్లను గేమింగ్, బెట్టింగ్ వెబ్ సైట్లకు రీడైరెక్షన్ చేస్తారని అలా ఏర్పడిన ట్రాఫిక్ తో యాడ్ అడ్వర్టైజ్ క కంపెనీలు రవికి చెందిన యాడ్ బుల్ కంపెనీకి డబ్బులు చెల్లించేవని వెల్లడించారు. ఇలా రవి ఐ బొమ్మకు వచ్చిన యూజర్లను బలవంతంగా గేమింగ్, బెట్టింగ్ యాప్ లకు రీడైరెక్షన్ చేసి డబ్బులు సంపాదించాడని తెలిపారు. రవి డివైజ్ లలో మిలియన్ల కొద్ది బైట్ల డేటా ఉందని వాటిని రిట్రీట్ చేసి అనాలసిస్?కు చాలా టైమ్ పడుతుందన్నారు. ఇలా మూడు దశల్లో రవి యూజర్లను ఉపయోగించుకుని క్యాష్ చేసుకున్నాడని తెలిపారు.

# తిరుమలలో డిసెంబర్ 30 నుంచి వైకుంఠద్వార దర్శనాలు



**అక్షర విజేత** : తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగే వైకుంఠద్వార దర్శనాలపై టీటీడీ కీలక ప్రకటన చేసింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు 10 రోజుల పాటు వైకుంఠద్వార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపింది. అయితే వీటిలో మొదటి మూడు రోజులు (డిసెంబర్ 30, 31 %ద% జనవరి 1) కేవలం ఆన్‌లైన్ బుకింగ్ చేసుకున్న వారికి మాత్రమే దర్శనం ఉంటుంది. ఆ తర్వాత ఏడు రోజులు (జనవరి 2 నుంచి 8 వరకు) వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా సాధారణ సర్వదర్శనం ఉంటుంది. - రాష్ట్ర పండుగగా జగ్గన్న తోట ప్రభల తీర్థంఈ పది రోజులూ ప్రోటోకాల్ %ఎ్ఞూ%లు మినహా అన్ని సాధారణ %ఎ్ఞూ% బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి ట్రస్ట్, %బాజుణ%, ఆర్జిత సేవలు పూర్తిగా రద్దు చేస్తున్నట్లు టీటీడీ వెల్లడించింది. కాగా గతేడాది వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఐదుగురు మరణించగా.. 45 మందికి పైగా గాయపడ్డ విషయం తెలిసిందే. మరోసారి అలాంటి ఘటన పునరావృత్తం కాకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటోంది టీటీడీ.

## 260 పరుగుల వద్ద సౌతాఫ్రికా డిక్లేర్..
# భారత్ లక్ష్యం 549 పరుగులు



రెండో టెస్టుపై సౌతాఫ్రికా జట్టు పూర్తి ఆదిక్యాన్ని కొనసాగిస్తుంది. మొదటి ఇన్నింగ్స్ లో 489 పరుగులు చేసిన ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 260 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. స్టబ్స్ 94 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రెండో ఇన్నింగ్స్ లో రవీంద్ర జడేజా 4 వికెట్లు తీసుకున్నాడు. కాగా ఈ మ్యాచులో భారత్ విజయం సాధించాలంటే 108 ఓవర్లలో 549 పరుగులు చేయాల్సి ఉంది. మరి ఈ మ్యాచులో భారత్ ఎదుట ఉన్న భారీ స్కోరును బ్యాటర్లు చేధిస్తారా.. లేక మొదటి ఇన్నింగ్స్ లో అవుట్ అయినట్లే వెంట వెంటనే వికెట్లు కోల్పోయి.. ఈ టెస్టులో కూడా ఓడిపోయి.. సిరీస్ ను చేజార్చుకుంటారో తెలియాలంటే వేచి చూడాల్సిందే.ం

## బీసీసీఐ అత్యవసర మీటింగ్..
# గంభీర్ రాజీనామా ?



భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కు బిగ్ షాక్ తగిలినట్లు తెలుస్తోంది. అతన్ని తప్పించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇందులో భాగంగానే నవంబర్ 30వ తేదీన బీసీసీఐ పెద్దలు అత్యవసరంగా సమావేశం కాబోతున్నారట. స్వదేశంలో వరుసగా భారత జట్టు, సిరీస్ లు కోల్పోతున్న నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.భారత జట్టు బ్యాటింగ్ లైనప్ మార్చడం, అనవసర ప్రయోగాలు చేయడం, హర్షిత్ రాణా లాంటి ప్లేయర్లకు ఎక్కువగా అవకాశాలు ఇవ్వడంపై బీసీసీఐకి చాలా ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో గౌతమ్ గంభీర్ పై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నవంబర్ 30వ తేదీన గంభీర్ భవిష్యత్తుపై బీసీసీఐ నిర్ణయం తీసుకుంటుందని చెబుతున్నారు. అతని చేత రాజీనామా చేయించి, కొత్త కోచ్ ను నియామకం చేసే యోచనలో బీసీసీఐ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ భారత జట్టు హెడ్ కోచ్ పదవికి గౌతమ్ గంభీర్ రాజీనామా చేస్తే, అతని స్థానంలో వీవీఎస్ లక్ష్మణ్ బాధ్యతలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# స్మృతి పెళ్లి వాయిదా.. పలాష్ సోదరి షాకింగ్ పోస్ట్



పలాష్ ముచ్చల్ - స్మృతి మందాన వివాహం అర్థాంతరంగా ఆగిపోయిన సంగతి తెలిసిందే. పెళ్లి జరగాల్సిన కొన్ని క్షణాల ముందే, స్మృతి మందాన తండ్రికి గుండెపోటు వచ్చింది. దీంతో అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ తరుణంలోనే స్మృతి మందాన వివాహం వాయిదా పడింది. ఇక ఇవాళ పలాష్ కూడా అస్వస్థతకు గురై, ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యాడని ప్రచారం సాగుతోంది. దీంతో ఈ న్యూస్ కూడా వైరల్ గా మారింది. ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో స్మృతి తండ్రికి ఈ పెళ్లి ఇష్టం లేదని, అందుకే ఇలా అనారోగ్యం డ్రామాలు ఆడుతున్నట్లు కొంత మంది ప్రచారం చేస్తున్నారు.ఇలాంటి నేపథ్యంలో స్మృతి మందానతో వివాహం వాయిదా పడడంపై పలాష్ ముచ్చల్ సోదరి పాలక్ కీలక ప్రకటన చేశారు. ఇలాంటి విపత్కర సమయంలో తమ కుటుంబాల గోప్యతకు గౌరవం ఇవ్వాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఆదివారం ఉదయం స్మృతి మందాన తండ్రి శ్రీనివాస్ కు హార్ట్ ఎటాక్ రావడంతో పెళ్లి వాయిదా వేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఇదే నిజమన్నారు. కానీ కొంతమంది రకరకాల వార్తలు వైరల్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పరిస్థితి కుదుటపడే వరకు ఎలాంటి తప్పుడు సమాచారం వైరల్ చేయకండని కోరారు

## భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు
# తెలిపిన ప్రధాని మోడీ



వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025 గ్రేటర్ నోయిడాలోని షహీద్ విజయ్ సింగ్ పాథిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. భారత్ ఆతిథ్య దేశంగా వ్యవహరించిన ఈ పోటీల్లో 18 దేశాల నుంచి 130 మంది బాక్సర్లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రపంచ స్థాయి పోటీలు, బలమైన ప్రత్యర్థుల మధ్య భారత్ రికార్డు స్థాయి పతకాలు సాధించడం ఈ టోర్నమెంట్‌ను మరింత విశేషంగా నిలిపింది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మన అథెట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. "భారత అథ్లెట్లు వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్ 2025లో చరిత్ర సృష్టించారు. ఎన్నడూ లేని విధంగా మొత్తం 20 పతకాలు, అందులో 9 స్వర్ణాలు, అనేక రజత%-%కాంస్యాలు సాధించి ప్రపంచ బాక్సింగ్ వేదికపై భారత ప్రతిభను మరోసారి నిలబెట్టారు. టార్గెట్ చేస్తే దేశాన్ని షేక్ చేస్తా... మమతా బెనర్జీ వార్నింగ్‌శారీరక%-%మానసిక దృఢత, కఠిన సాధన, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే ధైర్యం ఇవన్నీ కలసి భారత బాక్సర్ల ఈ గర్వకారణ విజయానికి కారణమయ్యాయి. ప్రపంచంలోని అత్యుత్తమ బాక్సర్లతో తలపడుతూ, మెడల్స్ ట్యాలీలో టాప్ ర్యాంక్‌ను అందుకోవడం భారత బాక్సింగ్ రంగానికి ఒక మైలురాయిగా నిలిచింది." అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. అలాగే ఈ విజయాలు భారత క్రీడా రంగంలో పెరుగుతున్న శక్తి, యువ అథ్లెట్లలోని ప్రతిభ, ప్రభుత్వం, క్రీడా సంస్థలు అందిస్తున్న సహకారం అన్నీ కలిసి సాధించిన ఫలితం అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బాక్సర్ల అద్భుత ప్రదర్శనపై దేశవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వారి కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్ పోటీల్లో కూడా ఇలాగే భారత గర్వాన్ని ప్రపంచానికి చూపించాలని ప్రధాని సహా పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# కబడ్డీ మహిళల ప్రపంచకప్ విజేత భారత్

### ఫైనల్లో చైనీస్ తైపీపై విజయం
### రెండోసారి ట్రోఫీ హస్తగతం



ప్రపంచకప్ మహిళల కబడ్డీ టోర్నమెంట్‌లో భారత జట్టు విజేతగా నిలిచింది. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన మెగా టోర్నీలో రీతూ నేగి సారథ్యంలోని భారత జట్టు అజేయంగా ట్రోఫీ చేజిక్కించుకొని మట్టి ఆటలో మన ఆధిక్యాన్ని చాటింది. సోమవారం జరిగిన ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు 35%-%28 పాయింట్ల తేడాతో చైనీస్ తైపీని చిత్తు చేసింది. %మొత్తం 11 జట్లు పాల్గొన్న ఈ టోర్నీ సెమీఫైనల్లో పటిష్ట ఇరాన్ జట్టును మట్టికరిపించిన మన అమ్మాయిలు... ఫైనల్లోనూ అదే జోరు కొనసాగించారు. మ్యాచ్ ఆరంభం నుంచే ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగిన భారత జట్టు... అటు రైడింగ్, ఇటు ట్యాక్లింగ్‌లో ఆకట్టుకుంది. 2012లో భారత్ వేదికగా జరిగిన తొలి ప్రపంచకప్‌లో ఇరాన్‌పై గెలిచి చాంపియన్‌గా నిలిచిన టీమిండియా... ఇప్పుడు రెండో సారి ట్రోఫీ హస్తగతం చేసుకుంది. టోర్నీ ఆసాంతం రాణించిన భారత జట్టు... ఫైనల్లో చైనీస్ తైపీపై సంపూర్ణ ఆధిపత్యం కనబర్చింది. చక్కటి డిఫెన్స్‌తో పాటు... కీలక సమయాల్లో పాయింట్లు సాధిస్తూ పైచేయి కొనసాగించింది. కెప్టెన్ రీతూ నేగి అన్నీ తానై జట్టును నడిపించగా... వైస్ కెప్టెన్ పుష్ప తన రైడింగ్‌తో కట్టిపడేసింది. జట్టుకు అవసరమైనప్పుడల్లా పాయింట్లు సాధించి ట్రోఫీ కైవసం చేసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది. హెడ్ కోచ్ తేజస్వి ఆధ్వర్యంలో బరిలోకి దిగిన టీమిండియా... చక్కటి సమన్వయం, సమష్టితత్వంతో కట్టిపడేసింది. తుది పోరు ఆరంభంలో చైనీస్ తైపీ గట్టి ప్రతిఘటన కనబర్చే ప్రయత్నం చేసింది. అయితే పట్టువదలని టీమిండియా మ్యాచ్ 13వ నిమిషంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి 18%-%15తో ముందంజ వేసింది. ఈ దశలో భారత కెప్టెన్ రీతూ నేగి గాయపడటంతో ఉత్కంఠ పెరిగినా... ఎక్కడా ఒత్తిడికి గురికాని టీమిండియా ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకుంటూ మ్యాచ్‌పై పట్టు సాధించి జగజ్జేతగా నిలిచింది. రీతూ, పుష్పతో పాటు చంపా ఠాకూర్, భావన ఠాకూర్, సాక్షి శర్మ భారత విజయాల్లో కీలకంగా వ్యవహరించారు. వరుసగా రెండోసారి ప్రపంచకప్ కైవసం చేసుకున్న భారత మహిళల జట్టుకు అన్నివైపుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా రాజకీయ, క్రీడా, సినీ రంగ ప్రముఖులు భారత మహిళల విజయాన్ని శ్లాఘించారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా లక్ష్య సేన్



%ఏడాది విరామం తర్వాత భారత నంబర్‌వన్ షట్లర్ లక్ష్య సేన్ తన ఖాతాలో మరో అంతర్జాతీయ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఆదివారం ముగిసిన ఆస్ట్రేలియన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్%-%500 బ్యాడ్మింటన్ టోర్నీ ప్రపంచ 14వ ర్యాంకర్ లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్ విభాగంలో విజేతగా అవతరించాడు.%38 నిమిషాల్లోనే ముగిసిన ఫైనల్లో లక్ష్య సేన్ 21%-15, 21-%11తో ప్రపంచ 26వ ర్యాంకర్ యుషి తనాకా (జపాన్)పై నెగ్గాడు. గత ఏడాది నవంబర్‌లో సయ్యద్ మోడీ ఓపెన్ సూపర్%-%300 టోర్నీలో టైటిల్ నెగ్గిన లక్ష్య సేన్ ఆ తర్వాత మరో టైటిల్ సాధించలేకపోయాడు.ఈ ఏడాది హాంకాంగ్ ఓపెన్‌లో ఫైనల్ చేరినప్పటికీ రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు. విజేతగా నిలిచిన లక్ష్య సేన్‌కు 35,625 డాలర్ల (రూ. 31 లక్షల 92 వేలు) ప్రైజ్‌మనీ, 9200 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

## పీవీ సింధు ఫిట్‌నెస్‌పై
# సైనా నెహ్వాల్ కీలక వ్యాఖ్యలు



భారత షట్లర్లు బాగానే రాణిస్తున్నారని, అయితే అంతర్జాతీయ బ్యాడ్మింటన్ స్థాయికి తగ్గ శారీరక ఫిట్‌నెస్‌ను ఇంకాస్త మెరుగుపరుచుకోవాలని భారత బ్యాడ్మింటన్ దిగ్గజం సైనా నెహ్వాల్ సూచించింది. ప్రత్యర్థుల్ని ఓడించే సత్తా మన ఆటగాళ్లకు ఉందని కావాల్సిందల్లా శారీరక దృఢత్వమేనని చెప్పింది. సింగిల్స్‌లో భారత ఆశాకిరణం లక్ష్యసేన్ అని చెప్పింది.%పాతవారిని మార్చాలిసైనా నెహ్వాల్ మాట్లాడుతూ తరచూ గాయాలపాలవడం, అమ్మాయిల్లో దూకుడు లోపించడం, ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో మరింత సుకుమారంగా మారడంపై తన అభిప్రాయాల్ని వ్యక్తపరిచింది. 'మునుపటిలా రాణించాలంటే మనం మరింత నిలకడ సాధించాలి. సాత్విక్%-%చిరాగ్ జోడీ, లక్ష్యసేన్, సింధు లేదంటే తర్వాతి తరం ఆటగాళ్లెవరైనా సరే ఫిట్‌నెస్‌కు మరింత ప్రాధాన్యమివ్వాలి.అప్పుడే ఆటలో స్థిరమైన ఫలితాలు సాధించగలం. దీనికోసం మన షట్లర్లు ముందుగా నిష్ణాతులైన కోచ్‌లు, సుశిక్షితులైన ఫిజియోల్ని ఎంచుకోవాలి. అనువైన, అవసరమైన కోచ్‌లు దొరికేవరకూ అన్వేషిస్తూనే ఉండాలి. కచ్చితంగా పాతవారిని మార్చాలి. అప్పుడే వరుసగా టోర్నీలు ఆడేందుకు, టైటిల్స్ గెలిచేందుకు ఫిట్‌నెస్ స్థాయిల్ని అమాంతం పెరిగేందుకు దోహదపడతాయి' అని పేర్కొంది. అంతర్జాతీయ చాంపియన్లు విక్టర్ అక్సెల్సన్, కరోలినా మారిన్‌లు అదే చేశారని, మేటి కోచ్‌లు, ఫిజియోల కోసం పదే పదే ఫిట్‌నెస్, మెంటల్ కండీషనింగ్ కోచ్‌లను మార్చారని సైనా గుర్తు చేశారు. సింధు గురించి సైనా మాటల్లో.."శరీరం సహకరించినంత వరకు అంతా బాగుంటుంది. కానీ ఒక్కోసారి శరీరం మనసు మాట వినదు. మనమేమీ యంత్రాలం కాదు కదా!.. చాలా ఏళ్లుగా సింధు పూర్తి ఫిట్‌నెస్‌తో ఉంటోంది. తను ఎప్పుడూ తీవ్రమైన గాయాలబారిన పడలేదు. అయితే, వయసు పెరుగుతున్న కొద్దీ శరీరం సహకరించకపోవచ్చు.తనొక అద్భుతమైన ప్లేయర్. టోర్నీల్లో ఎలా గెలవాలో తనకు తెలుసు. అయితే, ముందుగా చెప్పినట్లు ఒక్కోసారి ఫిట్‌నెస్ సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఒకవేళ సింధు గనుక వాటిని అధిగమిస్తే ముమ్మందు ఇంకా గొప్పగా ఆడుతుంది" అని సైనా నెహ్వాల్ చెప్పుకొచ్చింది.

# భారత్ శుభారంభం



సుల్తాన్ అజ్లాన్ షా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు శుభారంభం చేసింది. ఆదివారం జరిగిన తొలి పోరులో ఐదుసార్లు చాంపియన్ భారత జట్టు 1%-%0 గోల్స్ తేడాతో మూడు సార్లు చాంపియన్ దక్షిణ కొరియాను చిత్తుచేసింది. భారత్ తరఫున మొహమ్మద్ రాహీల్ (15వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. ఆరేళ్ల విరామం తర్వాత ఈ టోర్నీలో ఆడిన భారత జట్టు... ఆరంభం నుంచి పూర్తి ఆధిపత్యం కనబర్చింది. 2019లో చివరిసారిగా ఈ టోర్నమెంట్‌లో ఆడిన టీమిండియా రన్నరప్‌గా నిలిచింది. %అప్పుడు ఫైనల్లో ఓడిన కొరియాపైనే గెలిచి ఈ సీజన్‌లో బోణీ కొట్టింది. దిల్‌ప్రీత్ సింగ్ చక్కటి పాస్‌తో రాహీల్‌కు గోల్ చేసే అవకాశం దక్కగా... మ్యాచ్ ఆసాంతం మనవాళ్ల పైచేయి సాగింది. మ్యాచ్ 27వ నిమిషంలో కొరియా జట్టుకు స్కోరు సమం చేసే అవకాశం వచ్చినా దాన్ని వినియోగించుకోలేకపోయింది. భారీ వర్షం కారణంగా ఈ మ్యాచ్ నిర్ణీత సమయం కంటే ఆరు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. తొలి రోజు జరిగిన ఇతర రెండు మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిశాయి. న్యూజిలాండ్, మలేసియా జట్ల మధ్య మ్యాచ్ 2%-%2 గోల్స్‌తో సమం కాగా... బెల్జియం, కెనడా జట్ల మధ్య పోరు 1%-%1 గోల్స్‌తో 'డ్రా' అయింది. తదుపరి పోరులో సోమవారం బెల్జియంతో భారత జట్టు తలపడనుంది. మొత్తం ఆరు జట్లు తలపడుతున్న ఈ టోర్నమెంట్‌లో రౌండ్ రాబిన్ పద్ధతిలో ఒక్కో జట్టు మిగిలిన ఐదు టీమ్‌లతో మ్యాచ్‌లు ఆడనుంది.

# లక్కీ వెర్‌స్టాపెన్

### లాస్ వేగస్ గ్రాండ్‌ప్రి టైటిల్ కైవసం
### రేసు ముగిశాక నోరిస్,
### ప్రియాస్ట్రిలపై అనర్హత వేటు
### డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్
### రేసులోకి వచ్చిన రెడ్‌బుల్ డ్రైవర్



ఫార్ములావన్ (ఎఫ్1) 2025 సీజన్‌లో రెడ్‌బుల్ జట్టు డ్రైవర్, నాలుగుసార్లు ప్రపంచ చాంపియన్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్‌కు అదృష్టం కలిసివచ్చింది. ఈ సీజన్ ఆరంభంలో పెద్దగా ఆకట్టుకోలేకపోయి డ్రైవర్స్ చాంపియన్‌షిప్ రేసులో వెనుకబడిన ఈ నెదర్లాండ్స్ డ్రైవర్... ద్వితీయార్థంలో అదరగొడుతున్నాడు. తాజాగా లాస్ వేగస్ గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచాడు. ఈ సీజన్‌లో అతడికిది ఆరో విజయం కావడం విశేషం. %మెక్‌లారెన్ డ్రైవర్లు లాండో నోరిస్, ఆస్కార్ పియాస్ట్రి అనర్హతకు గురవడంతో... డిఫెండింగ్ చాంపియన్ వెర్‌స్టాపెన్ డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్ రేసులో దూసుకొచ్చాడు. సీజన్‌లో మరో రెండు రేసులు మాత్రమే మిగిలుండగా... చాంపియన్‌షిప్ కైవసం చేసుకునేదెవరనేది ఆసక్తికరంగా మారింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం జరిగిన ప్రధాన రేసులో వెర్‌స్టాపెన్ 50 ల్యాప్‌లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 21 నిమిషాల 8.429 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు.తద్వారా పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న మెక్‌లారెన్ డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రిని వెర్‌స్టాపెన్ సమం చేశాడు. గతేడాది ఈ రేసు ద్వారానే నాలుగోసారి ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన వెర్‌స్టాపెన్... మరోసారి ఈ రేసు ద్వారానే పోటీలోకి వచ్చాడు. తొలి మలుపులోనే... రెండో స్థానం నుంచి రేసును ఆరంభించిన వెర్‌స్టాపెన్... తొలి మలుపులోనే రేసుపై పట్టు సాధించాడు. నోరిస్ వాయువేగంతో దూసుకెళ్తున్నా... వెర్‌స్టాపెన్ నిలకడగా ప్రయత్నిస్తూ అతడిని అధిగమించాడు. ఇక ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోని వెర్‌స్టాపెన్... చివరి వరకు అదే జోరు కొనసాగిస్తూ కెరీర్‌లో 69వ విజయం ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో వెర్‌స్టాపెన్ ఫాస్టెస్ట్ ల్యాప్‌ను సైతం తన పేరిట లిఖించుకున్నాడు. నోరిస్ రెండో స్థానంతో రేసును ముగించినా... అతడిపై అనర్హత వేటు పడటంతో మెర్సిడెస్ డ్రైవర్ జార్జ్ రసెల్ (1 గంట 21 నిమిషాల 31.975 సెకన్ల)కు ద్వితీయ స్థానం దక్కింది. మెర్సిడెస్‌కే చెందిన కిమీ ఆంటొనెల్లి (1 గంట 21 నిమిషాల 38.917 సెకన్లు) మూడో స్థానంలో నిలిచాడు. చార్లెస్ లెక్‌లెర్క్ (1 గంట 21 నిమిషాల 39.107 సెకన్లుబీ ఫెరారీ), కార్లోస్ సెయింజ్ (1 గంట 21 నిమిషాల 43.353 సెకన్లుబీ విలియమ్స్ రేసింగ్) వరుసగా నాలుగో, ఐదో స్థానాలు దక్కించుకున్నారు. ఏడుసార్లు ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్ (1 గంట 22 నిమిషాల 7.798 సెకన్లుబీ ఫెరారీ) ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఆ ఇద్దరిపై అనర్హత వేటు ఎందుకంటే... ఈ ఏడాది డ్రైవర్స్ చాంపియన్‌షిప్ సాధించాలని కలలు కంటున్న మెక్‌లారెన్ డ్రైవర్లకు షాక్ తగిలింది. రేసులో చక్కటి ప్రదర్శన కనబర్చిన ఆ జట్టుకు చెందిన నోరిస్ (2వ స్థానం), పియాస్ట్రి (4వ స్థానం)పై అనర్హత వేటు పడింది. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఉన్న వీరిద్దరూ ప్రధాన రేసు అనంతరం తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంటారనుకుంటే... సాంకేతిక కారణాల వల్ల ఈ ఇద్దరిపై వేటు వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నోరిస్ కారు ప్లాంక్ పరికరాల మందం... అనుమతించిన కనీస మందం కంటే తక్కువగా ఉండటంతో అతడి ప్రదర్శనను పరిగణనలోకి తీసుకోలేదు. ఇదే కారణంగా పియాస్ట్రిపై కూడా వేటు పడింది. నిబంధనల ప్రకారం దాని కనీస మందం 9 మిల్లీమీటర్లు ఉండాల్సి ఉంది. అయితే పియాస్ట్రి నడిపిన కారు ఎల్‌హెచ్‌ఎస్ ముందు భాగం 8.96 మిల్లీమీటర్లు, ఆర్‌హెచ్‌ఎస్ ముందు భాగం 8.74 మిల్లీమీటర్లు, ఆర్‌హెచ్‌ఎస్ వెనుక భాగం 8.90 మిల్లీమిటర్లుగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. నోరిస్ కారు కూడా 9 మిల్లీమీటర్ల కంటే తక్కువ ఉన్నట్లు గుర్తించారు. తయారీ సమయంలో అత్యధికంగా 0.001 మిల్లీ మీటర్ల కంటే ఎక్కువ తేడా ఉండదని... కానీ, రేసు అనంతరం ఈ ఇద్దరి కార్లు పరిశీలించగా... అవి నిబంధనలకు లోబడి లేవని నిర్వాహకులు తేల్చారు. దీంతో నోరిస్, పియాస్ట్రిపై అనర్హత వేటు విధించారు. టైటిల్ రేసు రసవత్తరం 24 రేసుల తాజా సీజన్‌లో ఇప్పటి వరకు 22 రేసులు ముగిశాయి. అందులో మెక్‌లారెన్ డ్రైవర్లు లాండో నోరిస్, ఆస్కార్ పియాస్ట్రి చెరో ఏడు రేసుల్లో విజయాలు సాధించగా... వెర్‌స్టాపెన్ ఆరు టైటిల్స్‌తో మూడో స్థానంలో ఉన్నాడు. అయితే పాయింట్ల పరంగా చూసుకుంటే నోరిస్ 390 పాయింట్లతో డ్రైవర్స్ చాంపియన్‌షిప్ రేసులో అగ్రస్థానంలో ఉండగా... పియాస్ట్రి, వెర్‌స్టాపెన్ చెరో 366 పాయింట్లతో వరుసగా రెండో, మూడో స్థానాల్లో ఉన్నారు. 'టాప్'లో ఉన్న నోరిస్‌కు... వెర్‌స్టాపెన్‌కు మధ్య 24 పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది. ఈ సీజన్‌లో మరో రెండు రేసులు మిగిలి ఉన్నాయి. గరిష్టంగా 50 పాయింట్లు అందుబాటులో ఉన్నాయి. చివరి రెండు రేసుల్లో నోరిస్ టాప్%-%10లో నిలవకుండా... వెర్‌స్టాపెన్ టైటిల్ గెలిస్తే వరుసగా ఐదో ఏడాది అతని ఖాతాలో డ్రైవర్స్ చాంపియన్‌షిప్ అతడికే దక్కుతుంది. సీజన్‌లోని తదుపరి రెండు రేసులు వరుసగా ఈ నెల 30న ఖతర్ గ్రాండ్‌ప్రి... డిసెంబర్ 7న అబుదాబి గ్రాండ్‌ప్రి జరుగుతాయి.



# సెన్సార్ టాక్ వచ్చేసింది.. రామ్ ఖాతాలో బ్లాక్ బస్టర్ పడ్డట్టేనా?

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నుంచి సినిమా వస్తుందంటే ఆ కిక్కే వేరు. కానీ ఈసారి రామ్ కేవలం ఎంటర్టైన్మెంట్ మాత్రమే కాదు, గుండెల్ని పిండేసే ఎమోషన్ తో వస్తున్నాడు. పాటలు, ట్రైలర్ తో ఇప్పటికే హైప్ క్రియేట్ చేసిన 'ఆంధ్ర కింగ్ తాలూకా' ఇప్పుడు రిలీజ్ కు రెడీ అయింది. తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా గురించి బయటకు వచ్చిన రిపోర్ట్ చూస్తుంటే, ఫ్యాన్స్ కాలర్ ఎగరేసుకోవడం ఖాయం అనిపిస్తోంది. రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాకు సర్టిఫికెట్ లభించింది. ఇక రన్ టైమ్ విషయానికి వస్తే, యాడ్స్ లేకుండా సినిమా 2 గంటల 35 నిమిషాల నిడివితో లాక్ చేశారు. మరీ ఎక్కువ కాకుండా, మరీ తక్కువ కాకుండా పర్ఫెక్ట్ రన్ టైమ్ తో వస్తున్నారు. అయితే అసలు విషయం రన్ టైమ్ లో లేదు, కంటెంట్ లో ఉంది. సెన్సార్ రిపోర్ట్ ప్రకారం రామ్ పోతినేని వన్ మ్యాన్ షో అని తెలుస్తోంది. ఆయన నటన సినిమాకు ప్రధాన ఆస్తిగా నిలవనుందట. రెగ్యులర్ కమర్షియల్ సినిమాల్లా కాకుండా, కథ చాలా ఫ్రెష్ గా, కొత్తగా ఉందని టాక్. ఒక సినిమా స్టార్ కు, అతని అభిమానికి మధ్య ఉండే ఎమోషనల్ బాండింగ్ ను దర్శకుడు మహేశ్ బాబు పి చాలా ఆర్గానిక్ గా, అద్భుతంగా చూపించారని ప్రశంసిస్తున్నారు. బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు! ముఖ్యంగా సినిమాలోని చివరి 45 నిమిషాలు అదిరిపోతుందని చెబుతున్నారు. క్లైమాక్స్ ఎపిసోడ్స్ ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా డిజైన్ చేశారట. ఆ ఎమోషనల్ కోర్ ఆడియన్స్ ను కచ్చితంగా కంటతడి పెట్టిస్తుందని అంటున్నారు. కన్నడ స్టార్ ఉపేంద్ర క్లైమాక్స్ లో వచ్చే సీన్స్ గూస్ బంప్స్ తెప్పిస్తాయని, సినిమాకు ఇవే హైలైట్ గా నిలుస్తాయని స్ట్రాంగ్ గా వినిపిస్తోంది. ఇక రామ్, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మధ్య కెమిస్ట్రీ కూడా బాగా వర్కవుట్ అయిందట. అలాగే తండ్రి పాత్రలో రావు రమేష్, రామ్ మధ్య వచ్చే సన్నివేశాలు మనసుకు హత్తుకునేలా ఉంటాయని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు సినిమాను విజువల్ గా చాలా గ్రాండ్ గా చూపించాయని తెలుస్తోంది. ప్రతి ఫ్రేమ్ లోనూ క్వాలిటీ కనిపిస్తోందని సెన్సార్ సభ్యుల నుంచి టాక్ వస్తోంది. సెన్సార్ టాక్ అయితే పాజిటివ్ గానే కాదు, బ్లాక్ బస్టర్ వైబ్స్ ఇస్తోంది. రిపోర్ట్స్ పాజిటివ్ గా వస్తుండటంతో అంచనాలు పీక్స్ కు వెళ్లాయి. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ అవుతున్న ఈ 'ఆంధ్ర కింగ్ తాలూకా', బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఫైనల్ గా రామ్ ఈసారి గట్టిగానే కొట్టేలా ఉన్నాడు.

# సింగర్ గా మారిన 'పోలిశెట్టి'.. సంక్రాంతి రూమర్స్ కు చెక్



సినిమాల గురించి రకరకాల రూమర్స్ వస్తుంటాయి. ముఖ్యంగా రిలీజ్ డేట్ దగ్గరపడుతున్నా ప్రమోషన్స్ లేకపోతే, ఆ సినిమా వాయిదా పడుతుందేమో అనే అనుమానం అందరికీ వస్తుంది. గత కొద్ది రోజులుగా నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సినిమా విషయంలోనూ ఇదే జరిగింది. షూటింగ్ లేట్ అవుతోందని, సంక్రాంతి రేసు నుంచి తప్పుకుంటున్నారని సోషల్ మీడియాలో గట్టిగానే ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఆ రూమర్స్ అన్నింటికీ చెక్ పెడుతూ, మేకర్స్ అదిరిపోయే అప్డేట్ తో ముందుకొచ్చారు. రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు హీరో నవీన్ పోలిశెట్టి అంటేనే కామెడీకి కేరాఫ్ అడ్రస్. ఆయన సినిమా వస్తుందంటే నవ్వుల గ్యారెంటీ ఉంటుంది. అయితే ఈసారి నవీన్ కేవలం నటనతోనే కాదు, తన గొంతుతో కూడా మ్యాజిక్ చేయడానికి రెడీ అయ్యాడు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వస్తున్న ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ 'భీమవరం బాల్మ' నవంబర్ 27న రిలీజ్ కానుంది. ఇక్కడ అసలు ట్విస్ట్ ఏంటంటే.. ఈ పాటను పాడింది మరెవరో కాదు, స్వయంగా నవీన్ పోలిశెట్టినే. లేటెస్ట్ గా రిలీజ్ చేసిన ప్రోమో వీడియోలో నవీన్ చేసిన హంగామా మామూలుగా లేదు. మంచి నీళ్లు కరెక్ట్ గా 32.5 డిగ్రీల వేడి చేసి, అందులో లవంగం, మృదంగం, చూయింగం కలిపి తాగితే వాయిస్ అద్భుతంగా వస్తుందంటూ నవీన్ చెప్పే డైలాగ్స్ కడుపుబ్బా నవ్విస్తున్నాయి. "ఈ మధ్య యాక్టర్లు సింగర్లు అయిపోతున్నారు, మరి సింగర్లు యాక్టర్లు అయిపోయారు కదా.. నేను పాడితే తప్పేంటి" అంటూ వేసిన సెటైర్లు పేలాయి. ఈ ఫన్ వీడియోతోనే సినిమాపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశారు. బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు! ఈ అప్డేట్ తో మరో కీలక విషయంపై కూడా ఫుల్ క్లారిటీ వచ్చింది. సినిమా విడుదల తేదీని 2026 జనవరి 14గా మేకర్స్ మరోసారి అధికారికంగా ప్రకటించారు. "పండగకి స్టెప్పులు వేయడానికి రెడీగా ఉండండి" అంటూ చేసిన ప్రకటనతో, సంక్రాంతి రేసులో రాజు గారి ఎంట్రీ పక్కా అని తేలిపోయింది. దీంతో వాయిదా రూమర్స్ కు ఫుల్ స్టాప్ పడినట్లే అని ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఇక ఈ సినిమా కాస్ట్ అండ్ క్రూ విషయానికి వస్తే.. మారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ కు జోడీగా అందాల భామ మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే ఈ సినిమాకు సంగీతం అందిస్తోంది మిక్కీ జె మేయర్. ఆయన మాస్ బీట్స్ కు నవీన్ ఎనర్జీ తోడైతే థియేటర్లో రచ్చ రంభోలానే. మొత్తానికి నవీన్ పోలిశెట్టి చాలా గ్యాప్ తర్వాత వస్తున్నా, గట్టిగానే ప్లాన్ చేసినట్లున్నారు. కామెడీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా సంక్రాంతికి పర్ఫెక్ట్ ఛాయిస్ అయ్యేలా ఉంది. సింగర్ గా నవీన్ ప్రయోగం ఎంతవరకు సక్సెస్ అవుతుందో తెలియాలంటే నవంబర్ 27 వరకు ఆగాల్సిందే.



# ఆంధ్రాకింగ్ కి పిఠాపురానికీ సంబంధమే లేదా?

**2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గం కావడంతో? పిఠాపురం ఇండియా అంతటా ఫేమస్ అయింది.**

ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా నటించిన 'ఆంధ్రా కింగ్ తాలూకా' మరో రెండు రోజుల్లో రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా టైటిల్ ప్రకటనతోనే సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయింది. టైటిల్ ట్రెండింగ్ లోనూ నిలిచింది. ఈ టైటిల్ రివీల్ అయిన వెంటనే పిఠాపురం తాలూకా స్ఫూర్తితో తీసుకున్నారా? అన్న సందేహాలు చాలా మందిలో ఉన్నాయి. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేసి తొలిసారి భారీ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గం కావడంతో? పిఠాపురం ఇండియా అంతటా ఫేమస్ అయింది. రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు అప్పటి వరకూ ఏపీ కే పరిమితమైన పిఠాపురం గురించి దేశమంతా మాట్లాడుకోవడం మొదలు పెట్టింది. దీంతో పవన్ అభిమానులు..నియోజకవర్గంలో ఫాలోవర్స్ పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ చర్చించుకోవడం..బైక్ నెంబర్ ప్లేట్ స్థానంలో ఈ పేరు వేయడం జరిగింది. దీంతో సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోనూ నిలిచింది. ఈ నేపథ్యంలో రామ్ సినిమాకు టైటిల్ క్యాచీగా ఉంటుందని దర్శకుడు మహేష్ ఇదే టైటిల్ పెట్టినట్లు ప్రచారం జరిగింది. కానీ ఆ టైటిల్ కి..పిఠాపురానికి ఎలాంటి సంబంధం లేదని తాజాగా తేల్చేసాడు. ఇది ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి కథగా రివీల్ చేసాడు. బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు! కథ అప్పుడు రాసుకున్నదే. ఈ నేపథ్యంలో ఆంధ్రాకింగ్ తాలూకా అనే టైటిల్ నిర్ణయించామన్నారు. దీంతో సోషల్ మీడియాలో జరిగిన ప్రచారానికి...సినిమాకు ఎలాంటి సంబంధం లేదని తేలిపోయింది. రామ్ ని మహేష్ కలిసినప్పుడు 20 నిమిషాలే సమయం ఇచ్చాడట. ఆ సమయంలో కథ విని నచ్చడంతో మూడు గంటలు కేటాయించినట్లు తెలిపారు. ఆ తర్వాత మైత్రీ మూవీ మేకర్స్ కు చెప్పగా సింగిల్ సిట్టింగ్ లోనే ఒకే చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొదలు పెట్టి పూర్తి చేయడానికి రెండేళ్లు సమయం పట్టిందన్నారు. నిన్న భాగ్యశ్రీ.. నేడు రామ్.. రూమర్స్ పై క్లారిటీ మహేష్ తొలి సినిమా సందీప్ కిషన్ హీరోగా నటించిన 'రారా కృష్ణయ్య'. కానీ ఈ సినిమా అంచనాలు అందుకోలేదు. తొలుత ఈ చిత్రాన్ని తెరకెక్కించాలను కోలేదుట. అప్పటి పరిస్థితులు కారణంగా చేసినట్లు తెలిపారు. కానీ ఆ సినిమా ప్లాప్ అవ్వడం కలసొచ్చిందన్నాడు. సినిమా హిట్ అయితే గనుక తన దారంటే తెలిసేది కాదన్నారు. ప్లాప్ తర్వాత తనకేం కావాలో డిసైడ్ చేసుకున్నట్లు చెప్పుకొచ్చాడు. ఈ సినిమా విజయం కూడా కీలకమే. మహేష్ గత సినిమా %-%మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తెరకెక్కించిన సంగతి తెలిసిందే.



# బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు!

కొంత మంది సెలబ్రిటీలకు పేర్లకు ముందు బిరుదులు వేసుకోవడం నచ్చదు. వాటితో పిలుపించుకోవడానికి కూడా ఇష్టపడరు. కోలీవుడ్ స్టార్స్ అజిత్ , విశాల్, సూర్య లాంటి స్టార్లకు ఆ కోవకు చెందిన వారే. కానీ అభిమానుల కోరిక మేరకు మాత్రం స్క్రీన్ పై ట్యాగ్స్ తప్పవు. అవి లేనిదే అభిమానులు ఎంత మాత్రం అంగీకరించరు. తాజాగా బాలీవుడ్ స్టార్ మనోజ్ బాజ్ పాయ్ కి కూడా ట్యాగులంటే ఎంత మాత్రం నచ్చదనేసారు. తన పేరు ముందు తాను ఓ స్టార్ అనే బిరుదు వేసుకోవడం నచ్చదన్నారు. తనని ఓనటుడిగా లేదా స్టార్ గా అనుకుంటారా? అనే ప్రశ్న ఉత్పన్నమైంది. రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు యువకులకు మాత్రమే కాదు: స్టార్ అనే పదాన్ని తాను ఎంత మాత్రం తీసుకోనన్నారు. 65 ఏళ్ల వ్యక్తిగా నటించగలను. ప్రధాన పాత్రలు పోషించ గలను. ఎలాంటి పాత్ర అయినా సంకోంచం లేకుండా చేస్తాను. ఇదంతా పరిశ్రమలో ఓ సంప్రదాయంగా నమ్మి తాను. సినిమాలో లీడ్ రోల్ అంటే కేవలం యువకులది మాత్రమే కాదు. బలమైన పాత్రలో ఏ వయసు వారైనా నటించవచ్చు . పాత్రకు వయసు అడ్డు రాదన్నది మాత్రమే తాను నమ్ముతానన్నారు. కెరీర్ ఆరంభం నుంచి తాను ఇదే పంథాలో ఉన్నానన్నారు. ఎలాంటి పాత్ర పోషించినా అందులో తన నటన మాత్రమే కనిపించాలన్నారు. ఆంధ్రాకింగ్ కి పిఠాపురానికీ సంబంధమే లేదా? అలాగైతే ఎంతో కాలం కొనసాగలేం: తానెప్పుడు అలాగే సిద్ధమై కెమెరా ముందుకెళ్తానన్నారు. స్టార్ అనే ఇమేజ్ తో మ్యాకప్ వేసుకోనన్నారు. ఏ నటుడైనా జీరో నుంచి మొదలై హీరో అవుతాడు. తాము ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ఫరిదిలో అది హీరో రోల్ తో సమానమే. లెక్కలేసుకుని పనిచేస్తే గనుక ఇండస్ట్రీలో ఎంతో కాలం కొనసాగలేము అన్నది మనోజ్ బాజ్ పాయ్ అభిప్రాయంగా తెలుస్తోంది. ఇటీవలే ఆయన నటించిన సంచలన సిరీస్ %-%ప్యామిలీ మ్యాన్%-% నుంచి మూడవ సీజన్ కూడా రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. మరోసారి శ్రీకాంత్ తివారీగా ప్రేక్షకుల్ని అలరించారు. %ూశ్రీంశీ =ఝు% - నిన్న భాగ్యశ్రీ.. నేడు రామ్.. రూమర్స్ పై క్లారిటీ నాల్గవ సీజన్ కూడా : మూడవ భాగం కూడా గ్రాండ్ సక్సెస్ అయింది. అలాగే %-%ఫ్యామిలీ మ్యాన్ 4%-% కూడా ఉందని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో గత సీజన్లలో దొరకని ప్రశ్నలకు సమాధానాలన్నీ దొరుకుతాయన్నారు. మనోజ్ బాజ్ బాలీవుడ్ లో ఎన్నో సినిమాల్లో నటించారు. వైవిధ్యమైన పాత్రలతో తకనంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ను దక్కించుకున్నారు. కానీ వాటన్నింటికంటే %-%ప్యామిలీమ్యాన్%-% వెబ్ సిరీస్ తో మరింత పాపులర్ అయ్యారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ మెయిన్ బూట్ సినిమాలో నటిస్తున్నారు. ఈసినిమా ఆన్ సెట్స్ లో ఉంది. అన్ని పనులు పూర్తి చేసుకుని వచ్చే ఏడాది విడుదల కానుంది.

# బిగ్ సర్ ప్రైజ్....పాన్ ఇండియా సినిమాల్లో మహేష్ మేనల్లుడు!



టాలీవుడ్ లో వారసుల ఎంట్రీ అంటే ఎప్పుడూ ఒక స్పెషల్ క్రేజ్ ఉంటుంది. తమ అభిమాన హీరో పోలికలతో ఉండే పిల్లలను స్క్రీన్ మీద చూడాలని ఫ్యాన్స్ ఆశపడటం సహజం. ఇప్పటికే ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మహేష్ బాబు ఇండస్ట్రీని ఏలుతుండగా, గౌతమ్ ఎంట్రీ కోసం వెయిటింగ్ నడుస్తోంది. కానీ ఈలోపే ఆ కాంపౌండ్ నుంచి మరో బాబు వెండితెర అరంగేట్రం చేయడానికి రెడీ అయ్యాడు. అది కూడా మామూలు సినిమాలతో కాదు. ఈ బుడతడు సోషల్ మీడియాలో ఇప్పటికే ఫుల్ ఫేమస్. అతను మరెవరో కాదు సుధీర్ బాబు చిన్నకొడుకు దర్శన్. ఇప్పటికే తన డ్యాన్స్ వీడియోలతో నెటిజన్లను ఆకట్టుకున్నాడు. మేనమామ మహేష్ బాబు పోలికలతో ఉంటూ, తండ్రి సుధీర్ బాబు లాంటి ఈజ్ తో కనిపించే ఆ కుర్రాడు ఇప్పుడు ఏకంగా పాన్ ఇండియా స్టార్స్ సినిమాల్లో ఛాన్స్ కొట్టేశాడు. ఆ రెండు సినిమాలు కూడా ఇప్పుడు ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్ కావడం విశేషం. రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు 'వారణాసి' అనే క్రేజీ ప్రాజెక్ట్ లో దర్శన్ నటించబోతున్నాడని టాక్ వస్తోంది. ఇందులో ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు చిన్నప్పటి పాత్రలో దర్శన్ కనిపించనున్నాడట. ప్రస్తుతం దీనికి సంబంధించిన షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. మేనమామ చిన్నప్పటి రోల్ లో మేనల్లుడు కనిపించడం ఫ్యాన్స్ కు పండగ లాంటి వార్త. కేవలం మహేష్ బాబు సినిమాలోనే కాదు.. డార్లింగ్ ప్రభాస్ సినిమాలో కూడా దర్శన్ కు ఛాన్స్ దక్కిందని తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'లో కూడా దర్శన్ కనిపించనున్నట్లు టాక్ వస్తోంది. ఒకేసారి ఇటు మహేష్ బాబు పాత్రలో, అటు ప్రభాస్ సినిమాలో అవకాశాలు రావడం అంటే దర్శన్ లక్కీ అనే చెప్పాలి. బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు! దర్శన్ కు కెమెరా కొత్తేమీ కాదు. ఇన్నాళ్లు సుధీర్ బాబు తన సోషల్ మీడియా ఖాతాల్లో దర్శన్ చేసే విన్యాసాలను పోస్ట్ చేస్తూనే ఉన్నారు. ఆ వీడియోలకు విపరీతమైన లైకులు, కామెంట్స్ వచ్చేవి. ఇప్పుడు అదే కాన్ఫిడెన్స్ తో వెండితెరపై సత్తా చాటడానికి వస్తున్నాడు. మహేష్ బాబు చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి స్టార్ అయినట్టే, దర్శన్ కూడా అదే బాటలో వెళ్తున్నాడు. మొత్తానికి ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి ఇప్పుడు ఈ బుడ్డోడు కూడా ఇండస్ట్రీలో అడుగుపెట్టేశాడు. చిన్నప్పుడే ఇలాంటి భారీ ప్రాజెక్టులతో కెరీర్ మొదలుపెడుతున్నాడంటే, భవిష్యత్తులో స్టార్ హీరో అయ్యే ఛాన్సులు గట్టిగానే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో దర్శన్ నటన ఎలా ఉంటుందో, ఆడియన్స్ ను ఎలా మెప్పిస్తాడో చూడాలి మరి. సిర్న్

# వేదికపై జారిపడ్డ మిస్ జమైకా ప్రస్తుత స్టాటస్

అందాల రాణాలు వేదికలపై వయ్యారంగా నడుచుకుంటూ వెళ్లడం చూపరులకు చాలా సులువుగా కనిపించవచ్చు. కానీ ఇది అందాల రాణులను ఒక్కోసారి తీవ్ర ఒత్తిడిలోకి తీసుకుని వెళ్లొచ్చు. చాలా సందర్భాలలో వార్డ్ రోబ్ మాల్ ఫంక్షన్ (దుస్తులు జారిపోవడం) వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. కానీ ఇక్కడ అలాంటి సమస్య కాదు.. అంతకుమించి.. మిస్ జమైకా గాబ్రియెల్ హెన్రీ వేదికపై ప్రదర్శన ఇస్తున్న సమయంలో భయానకంగా జారి పడ్డారు. అలా హంసలా హొయలు పోతూ నడుచుకుంటూ ప్రదర్శన ఇస్తున్న మిస్ హెన్రీ వేదిక అంచుపై అడుగు వేసి జారి పడిపోయారు. ఆ సమయంలో ఎంతో వేగంగా తన తల భాగం వేదికకు ఢీకొట్టినట్టు వీక్షకులకు అర్థమవుతోంది. రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు ఈ వేదిక నుంచి హెన్రీని నేరుగా ఆస్పత్రి ఐసియుకి చేర్చింది కార్యకర్తల బృందం. ఇది నిజంగా ఊహించని ఘటన. భయానక ఘటన అని అభివర్ణించడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మిస్ జమైకాను పర్యవేక్షించేందుకు మిస్ యూనివర్స్ అధ్యక్షుడు రౌల్ రోచా రేయింబవళ్లు ఆస్పత్రి వద్దనే ఉన్నానని తెలిపారు. తాజాగా మిస్ జమైకా గాబ్రియెల్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ కి రెడీ అవుతోంది. ఎలాంటి సమస్యా లేదని ఆయన ప్రకటించారు. మిస్ జమైకా 2025, గాబ్రియెల్ హెన్రీ గత వారం థాయిలాండ్‌లో జరిగిన మిస్ యూనివర్స్ ప్రాథమిక రౌండ్ల సమయంలో ఊహించని విధంగా కింద పడిపోయారు. మిస్ గాబ్రియెల్ కింద పడిన తర్వాత ఆస్పత్రిలో తెరవెనక ఏం జరిగిందో రౌల్ రోచా వివరించారు. చివరికి ప్రమాదం నుంచి ఆమె బయటపడింది. డిశ్చార్జ్ కావడానికి ఇంకెంతో సమయం పట్టదని తెలిపారు. బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు!





బ్యాంకాక్‌లోని ఇంపాక్ట్ అరీనాలో నవంబర్ 19న సాయంత్రం గౌను విభాగంలో ర్యాంప్ వాక్ చేస్తుండగా ఈ సంఘటన జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు వేగంగా వైరల్ అయ్యాయి. ఆమె వేదిక అంచు నుండి జారిపడిన క్షణం, అందాల పోటీల నిర్వాహకుల బృందం వేగంగా వ్యవహరించిందని అధ్యక్షుడు రోచా తెలిపారు. ఆమె భద్రత ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి తక్షణ చర్య తీసుకున్నాం.. వైద్య సహాయం చేయడానికి నేను వ్యక్తిగతంగా సహకరించానని తెలిపారు. అత్యవసర వైద్య సంరక్షణను సమన్వయం చేసాను.. ఆసుపత్రికి వెంటనే తరలించడాన్ని పర్యవేక్షించాను అని తెలిపారు. రోల్ రోచా ఆసుపత్రిలో ఆమెతోనే ఉండిపోయానని, ఆమె కుటుంబంతో నేరుగా మాట్లాడానని కూడా తెలిపారు. సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణ లభించేలా చూసుకోవడానికి, అదనపు వైద్య తనిఖీలను సిఫార్సు చేసినట్టు తెలిపాడు. ఈ కాలంలోని అన్ని ఖర్చులను కూడా సంస్థ భరించిందని ధృవీకరించింది. ఇందులో ఆమె కుటుంబానికి హెూటల్ బసలు, రవాణా, విమాన మార్పులు సిబ్బంది ఖర్చులు కూడా ఉన్నాయి. %ూశ్రీంశీ =ఝు% - ఆంధ్రాకింగ్ కి పిఠాపురానికీ సంబంధమే లేదా?

# రెమ్యూనరేషన్ విషయంలో ఎప్పుడూ బాధ పడలేదు

**హీరోలకు పదుల కోట్లలో రెమ్యూనరేషన్లు ఇస్తే, హీరోయిన్లకు మాత్రం లక్షల్లోనో లేదంటే హీరో రెమ్యూనరేషన్ లో నాలుగో వంతు కూడా ఇవ్వరనే విషయం అందరికీ తెలిసిందే.**



ఇండస్ట్రీలో హీరోలతో పోలిస్తే హీరోయిన్లకు అన్నీ తక్కువే. హీరోలకు ఉండే సౌకర్యాలు, వారి రెమ్యూనరేషన్లు, వారికిచ్చే వాల్యూ అన్నీ ఎక్కువే. కెరీర్ విషయంలో కానీ, రెమ్యూనరేషన్ విషయంలో కానీ హీరోలకు ఉండే విలువ హీరోయిన్లకు ఉండదు. హీరోలకు పదుల కోట్లలో రెమ్యూనరేషన్లు ఇస్తే, హీరోయిన్లకు మాత్రం లక్షల్లోనో లేదంటే హీరో రెమ్యూనరేషన్ లో నాలుగో వంతు కూడా ఇవ్వరనే విషయం అందరికీ తెలిసిందే. ఈ రెమ్యూనరేషన్ల విషయంలో ఇప్పటికే ఎంతోమంది హీరోయిన్లు తమ బాధను వెళ్లిబుచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. సినిమాలో హీరోలతో పాటూ నటించినప్పటికీ, వారితో కలిసి డ్యాన్సులేసినప్పటికీ తమను వేరేలా చూస్తారని చెప్పారు. ఈ విషయంలో కొందరు హీరోలకు సపోర్ట్ గా మాట్లాడితే, మరికొందరు మాత్రం మార్కెట్ వాల్యూని బట్టే ఏదైనా ఉంటుందని తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ వస్తున్నారు. బిరుదులతో నేనేం చేసుకుంటానంటోన్న నటుడు! డిమాండ్ ను బట్టే రెమ్యూనరేషన్ గతంలో బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ కూడా ఈ విషయంలో నోరు విప్పి మాట్లాడారు. ఇండస్ట్రీలో ఆర్టిస్ట్ మేల్, ఫీమేల్ అని చూడరని, వారి వారి డిమాండ్, మార్కెట్, క్రేజ్ ను బట్టి నిర్మాతలు వారికి రెమ్యూనరేషన్ ను ఇస్తారని, ఒకవేళ హీరోయిన్ కు ఎక్కువ డిమాండ్ ఉండే దానికి తగ్గ పారితోషికమే ఇస్తారని, హీరోకు తక్కువ క్రేజ్ ఉంటే హీరోయిన్ల కంటే తక్కువ రెమ్యూనరేషన్ ఇస్తారని చెప్పారు. కాగా ఇప్పుడు ఇదే విషయమై సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్లలో ఒకరైన కీర్తి సురేష్ మాట్లాడారు. రెమ్యూనరేషన్ విషయంలో హీరోయిన్లకు తక్కువ ఇస్తున్నారనే విషయం గురించి మాట్లాడుతూ, ఎవరి జీతమైనా వారి పని, మార్కెట్, క్రేజ్ ను బట్టే ఉంటుందని, హీరోలతో కంపేర్ చేస్తే తనకు తక్కువ పారితోషికమిస్తారనే బాధ తనకెప్పుడూ లేదని, ఏదైనా డిమాండ్ ను బట్టే ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.